# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ)శుక్రవారంఆదివారం04ఆగస్టు 2024 పేజీలు : 12 Digital Edition


## మాజీ సీజేఐ ఎన్వీ రమణతో మందకృష్ణ మాదిగ భేటీ

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**

మాజీ సీజేఐ ఎన్వీ రమణతో మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు.



## రేషన్ షాపు ల ద్వారా తక్కువకే కందిపప్పు

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



ఏపీలోని నిరుపేదలకు తక్కువ ధరకే కందిపప్పు ను రేషన్ షాపుల ద్వారా అందించనున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల శనివారం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశంలో క్షేత్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు. పేదలకు అందించే బియ్యం పంపిణీ లో వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. రేషన్ బియ్యం దారి మళ్లించి కోట్లాది రూపాయాలను వైసీపీ పెద్దలు సంపాదించుకున్నారని విమర్శించారు. పేదలకు అందించాల్సిన రేషన్లో అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని సూచించారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతల విషయంలో ఏ పార్టీ అయినా చర్యలు ఒకేలా ఉంటాయని చెప్పారు.

## పెద్ద ఎత్తున ఎన్టీఆర్ భవన్ కు ప్రజలు

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్కు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. ఆయన్ను కలిసి వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితో ఎన్టీఆర్ భవన్ కిటకిటలాడింది. ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి చంద్రబాబు వినతులు స్వీకరించారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామంటూ పలువురు ఆయనకు వినతులు సమర్పించారు. వైకాపా ప్రభుత్వ వేధింపులతో బాధితుల్లా మిగిలామని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కార్యాలయం కిక్కిరిసింది.



## ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా..

### మంత్రి దానం నాగేందర్ కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్?

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**



ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా దమ్ముంటే మీరూ రావాలి అని మంత్రి దానం నాగేందర్ కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, శనివారం సవాల్ విసిరారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని కౌశిక్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్ అసెంబ్లీలో దుర్భాషలాడారని, ఆయన హెచ్చరికలకు ఎవరూ భయ పడరని, మళ్లీ పాత రోజులు వస్తాయని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. ఇవాళ కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దానం ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని దమ్ముంటే రావా లని సవాలు విసిరారు. దానం నాగేందర్‌కి కేసీఆర్ ఎమ్మెల్యే పదవిని భిక్షగా పెట్టారని తెలిపారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మాట్లా డాలని కౌశిక్ రెడ్డి అన్నారు. కాగా, అసెంబ్లీలోనూ దానం నాగేందర్, కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వివాదం జరిగిన విషయం తెలిసిందే. బయట తిరగనివ్వబోమని దానం నాగేందర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని సీఎం రేవంత్ సిగ్గులేకుండా చెప్పు కుంటున్నారంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. మరో నాలుగు నెలల్లో 2 లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ సర్కారు ఇవ్వాలని, జాబ్ క్యాలండర్ అంటూ ప్రభు త్వం ఒక ప్రకటన విడుదల చేసిందని అన్నారు...

## విద్యలో తెలంగాణను రోల్ మోడల్ గా నిలబెడుతాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



రాజకీయాలకతీతంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎం.ఎల్.ఏ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు పైన దృష్టి సారించి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని.. లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత సొంతంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందేలా విద్యార్థులకు తర్ఫీదునివ్వాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం నల్గొండ జిల్లాలో 20 లక్షల రూపాయల వ్యయంతో నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని హైదరాబాదులో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థినికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని, కళాశాలకు ఎలాంటి వసతులు అవసరమైన సహకారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వ కళాశాలలో మంచి అధ్యాపకులు, అనుభవజ్ఞులు ఉంటారని ప్రైవేట్ కళాశాలలో అనుభవం లేని వారు ఉంటారని, అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను ఉపయోగించుకోవాలని కోరారు. నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడమే కాకుండా, అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని, ఒకవేళ అధ్యాపకులు లేకుంటే అధ్యాపకులను నియమించుకున్నట్లయితే ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా జీతాలు చెల్లిస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ లోపు కళాశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థినిలు కోరగా 2000 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా కెంట్ వాటర్ ప్లాంట్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని , ఇందులో భాగంగా ప్రభుత్వం జాబ్ కాలండర్ ను సైతం విడుదల చేసిందని ,నల్గొండ పట్టణం సమీపంలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద 80 కోట్ల రూపాయల వ్యయంతో బహుళ వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇక్కడి నుండి చదువుకునే విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, పేద విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని, పట్టుదల, కృషి లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు కదలాలని కోరారు. రాజకీయాలకతీతంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి తెలంగాణను రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామని, గవర్నమెంట్ విద్యపై ఉన్న అపోహను తుడిచివేసే విధంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, యాజమాన్యం కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాసరాజు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ , నల్గొండ ఆర్డీవో రవి ,తహసీల్దార్ శ్రీనివాస్,అధ్యాపక బృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వయనాడ్ బాధితులకు రూ.3కోట్లు విరాళం..

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**



వయనాడ్ ప్రమాద బాధితులకు సాయం చేసేందుకు హీరో మోహన్‌లాల్ స్వయంగా ముందుకొచ్చారు. ఆయన టెరిటోరియల్ ఆర్మీ బేస్ క్యాంపునకు చేరుకున్నారు. టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉన్న మోహన్‌లాల్ విపత్తు ప్రాంతాన్ని సందర్శించి సైనికులతో సమావేశం అయ్యారు. బాధితులకు పునరావాసం కల్పించడం కోసం రూ.3 కోట్ల రూపాయలను విరాళం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# కమీషనరేట్ లో 70 మంది బాల కార్మికులకు విముక్తి.



ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ , రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%౧% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్చంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, దానిలో కమీషనరేట్ పరిదిలో 70 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-33, బాలికలు - 07 మొత్తం మంది - 40, మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-23, బాలికలు - 07 మొత్తం మంది-30మంది బాలకార్మికులను గుర్తించి తల్లితండ్రులకు అప్పగించామని తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. . పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన దుబ్బ డేవిడ్ రాజు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం
( హాలియా మున్సిపాలిటీ )

ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని దుబ్బ డేవిడ్ రాజు హర్షం వ్యక్తం తెలియజేయడం జరిగింది అదేవిధంగాఎస్సీ ఉప కులాలకు ఏడు దశాబ్దల కాలంగా రిజర్వేషన్ ఫలాలు అనుభవించక ఒక సామాజిక వర్గానికి చెందినవారు అనుభవిస్తుండడంతో మిగతావారు చాలా నష్టపోయారు 30 సంవత్సరాల క్రితం మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సుదీర్ఘమైనటువంటి పోరాటంలో ఎంతో మంది అమరులైనారు అమరుల త్యాగాల ఫలితం రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం ఫలితం ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్ర గవర్నమెంటు సుప్రీంకోర్టు తీర్పు తోటి అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి ముఖ్యమంత్రులు తీర్మానాలు చేయడం ద్వారా ఈ తీర్పును అమలు పరచాలని కోరుకుంటున్నాం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మేము రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఎస్సీలలో ఉన్నటువంటి 53 ఉపకులాలకు ఈ రిజర్వేషన్ ఫలాలు అందటానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ పార్టీ సిక్స్ ద్వారా సంక్రమించినటువంటి అధికారాలను ఉపయోగించి సుప్రీంకోర్టు ఈ తీర్పునివ్వడం ద్వారా ఎన్నో అణగారిన వర్గాల వారికి మేలు చేకూరి రాజ్యాంగ ఫలాలు అనుభవించడానికి అవకాశం కలుగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ తీర్పునిచ్చిన సుప్రీంకోర్టుకి సహకరించినటువంటి కేంద్ర గవర్నమెంట్ కి అలాగే రాష్ట్రాల ముఖ్యమంత్రులు అదేవిధంగా 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి ఉప కులాల మందకృష్ణ మాదిగకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం. తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధివెంకటాపురం
రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 నీ తుంగలో తొక్కిన, రాజకీయ పార్టీలు మరియు సుప్రీంకోర్టు.



రాజ్యాంగం తో చట్టాలతో సంబంధం లేదు అనుకుంటే రాజకీయ పార్టీలు , సుప్రీంకోర్టు లు ఏజెన్సీ లో మా నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని జీవో జారిచేయాలని డిమాండ్.వెంకటాపురం, ఆగస్టు3: ఎస్సీ వర్గీకరణ కు భారత అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు ను ముఖ్య కంఠం తో వ్యతిరేకించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని, నాయకులు రామటెంకి జానకిరావు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రం లో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 341ప్రకారం ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని , ఇదంతా రాజకీయ కోణంలో భాగంగా సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చినట్టు ఉందని అన్నారు. అధికార రాజకీయం తో, సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం రాజ్యాంగంలోని చట్టాలను తుంగలో తొక్కడమే అని అన్నారు. రాజ్యాంగం తో చట్టాలతో సంబంధం లేదు అనుకుంటే రాజకీయ పార్టీలు మరియు సుప్రీంకోర్టు ఏజెన్సీ లో మా నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని, జీవో జారి చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతా మా ఇష్టం అనుకునే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు, దీనికి తానా తందానా అంటూ మద్దతు పలికిన ప్రతిపక్ష పార్టీలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఇక్కడే పుట్టి తరతరాలుగా భూమిపై, భుక్తి పై హక్కులు లేకుండా ఇక్కడే చస్తూ బ్రతుకుతున్న మా కులస్తులకు ఏజెన్సీ చట్టాలు పూర్తిగా అమలు చేయాలని లేని పక్షంలో వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని, మిమ్మలను మా విధులలో తీరగనివ్వమని హెచ్చరించారు. వర్గీకరణ అనేది ముమ్మాటికీ ఏజెన్సీ లో ఉన్న మా కులస్తులకు, మా భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయమని, వర్గీకరణ ఎఫెక్ట్ వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ఐతే మా కులస్తులకు పూర్తిగా చీకటి బ్రతుకులు మారబోతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు . ప్రస్తుతం ఏజెన్సీ లో ఎస్సీ కి వచ్చేవి రెండు లేదా మూడు ఉద్యోగాలు మాత్రమే అని, ఈ వర్గీకరణ వల్ల ఈ రెండు లేదా మూడు ఉద్యోగాలు మా కులస్తులకు 100 కు 100 మార్కులు తెచ్చుకున్న సరే అస్సలు ఉద్యోగం రాదనీ, ఇంకా విద్యలో కూడా గురుకుల సీట్ల నుండి %ఎఎఎం% సీట్ల వరకూ ఎక్కువగా మా కులస్తులే నష్ట పోతారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మా భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం అని, రాజియాలలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో రాష్ట్ర, కేంద్ర మంత్రులు గా చెలామణి అయ్యే వాళ్ళు, వాళ్లకు ఇష్టమొచ్చినట్లు గా రాజ్యాంగాన్ని, కోర్టులను వాడుకుంటూ వాళ్ళ కులాలకు అనుకూలంగా చట్టాలను మార్చుంటున్నారన్నది ఈ తీర్పుతో తేట తెల్లమైందని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో మా విధులలో మిమ్మలను తిరగనిచ్చేది లేదంటూ హెచ్చరించారు.

# ఎడెల్లి గణపతి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం







చర్ల మండల కేంద్రంలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు,జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి ఆవరణంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహించారు. కరపత్ర ఆవిష్కరణకు ముందుగా మండల కేంద్రంలోని పురవీధుల్లో వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు అంటూ నినాదాలు చేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ జ ఆగస్టు 7,8,9 వ తేదీల్లో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ తో పాటు,జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నాట్లు తెలిపారు. కావున ఈ దీక్షలలో పాల్గొనేందుకు మండలంలోని మాలలు. దళిత మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమణమూర్తి,జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎడెల్లి గణపతి,మండల గౌరవ అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్ రావు,మాల మహానాడు సీనియర్ నాయకులు తోటమల్ల విజయవరావు,తోటమల కృష్ణారావు,నెట్ట అబ్బులు,రుంజ సుమన్.కొంగూరి సత్యనారాయణ,ఇప్ప ప్రభుదాస్, గడదేశి విద్యాసాగర్,నెట్ట రమేష్,బట్ట అనిల్,రుంజ బాబు,మేడాబత్తిని గోవర్ధన్ చిట్టి మల్ల మురళి,మేడి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష.






ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మాజీ సర్పంచ్ విరగోని సుజాత రమేష్ గౌడ్ అత్తమ్మ , సింగరపు అంజమ్మ కుటుంబాలను పరామర్శించిన పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ టౌన్ ప్రెసిడెంట్ ఎండి వహీద్,గర్రెపల్లి ఎంపీటీసీ పులి అనుష , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జట్టి సంపత్, మచ్చ సహకార సంఘం ప్రెసిడెంట్ కుందేళ్ళ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు లంకదాసరి రంగస్వామి ,నాయని బ్రహ్మ ప్రెసిడెంట్ సూరంపల్లి సంపత్, ఒడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు ఆవుల కనుకరాజు , నాగరాజు,ఆవుల నరేష్, ఎస్సీ కుల పెద్దమనుషులు, దుబ్బసి మల్లయ్య , లంకదాసరి బాబు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సున్నం రాజయ్య కి సిపిఎం మండల కమిటీ తరపున ఘన నివాళి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఏజెన్సీ అభివృద్ధి ప్రదాత సున్నం రాజయ్య కృషి ఎంతో ఉపయోగపడిందని మూడుపర్యాయాలు భద్రాచలం శాసనసభ్యునిగా ఉండి ఏజెన్సీ అభివృద్ధికి యన లేని కృషి చేశారని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల నాయకులు కారం నరేష్ అన్నారు. బిఎస్ రామయ్య భవన్లో జరిగిన సభలో మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల కొరకు పాటుపడే వ్యక్తిత్వ గల వ్యక్తి సున్నం రాజయ్య . ఈ ప్రాంతంలో అనేక గ్రామాలకు రహదారులు విద్యా వైద్యం మెరుగుపడ్డానికి అసెంబ్లీలో గళం ఎత్తి సమస్యను పరిష్కరించే వరకు వెంటపడి సాధించుకునే మనస్తత్వం రాజయ్య దని ప్రజలకు ఏ సమస్య అయినా పరిష్కరించే దిశలో ముందడుగు ఉండేవాడని తునికాకు బోనస్సు తునికాకు రేట్లు పెంచాలని పోరాటం సాగించాడని పోలవరం ప్రాజెక్టు నిర్వహి మిల్టెంట్ పోరాటం నిర్వహించినాడని పాదయాత్రల ద్వారా ప్రజలకు పక్షాన పోరాటం నిర్వహించిన వ్యక్తిని ఉద్యమ కాలంలో ఎన్నో అరెస్టులు పోరాటాలు నిర్వహించినాడని రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన పనులు చేసి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క. తాటి నాగమణి. దొడ్డి హరి నాగ వర్మ. షారోను వరలక్ష్మి. మొగళ్లపల్లి మాజీ సర్పంచ్ కురుసం సత్తిబాబు. పెద్దారపు శీను. తదితరులు పాల్గొన్నారు.

# మర్రి చెట్టుతండా గ్రామపంచాయతీలో గ్రామసభ

ప్రజా గొంతుక ఆగస్టు 4 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండ







గ్రామ సభలో పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చిన మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోతున్న స్వచ్ఛతనం-పచ్చదనం గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని నిర్ధారిస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుచుటకు గాను గ్రామ పంచాయతీలలో చేపట్టాల్సిన కార్యక్రమాలను గ్రామ సభ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ అట్టి పనులను గుర్తించడం జరిగింది మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛతనం-పచ్చదనం గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం వల్ల గ్రామాల్లో వీధులన్నీ పరిశుభ్రంగా మారి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటుంది మరియు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కాలు ప్రదేశాల్లో చెట్లు కూడా పెద్ద ఎత్తున నాటాలని, ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీలు గ్రామపంచాయతీ తదితర ప్రదేశంలో శానిటేషన్ నిర్వహించాలని గ్రామంలో ఉన్న అన్ని వార్డులలో పిచ్చి మొక్కలు తొలగించి దోమలు నివారించుటకు దోమల మందు స్ప్రే చేయించాలని వారు సూచించారు, గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసి బ్లీచింగ్ చేయాలని వారు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో టి ఏ పద్మ, ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ కమల, పశు వైద్యాధికారి జితేందర్,మాజీ వార్డు సభ్యులు బాలు,గ్రామస్థులు, సక్రియా,లొకిరామ్ పాక, బిక్కు, బాలు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 3
మంత్రి శ్రీధర్ బాబుకి సుందిల్ల గ్రామ రైతన్నల పాలభిషేకం.
రైతుల పక్షాన నిలిచిన అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు.
తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు.



రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు సుందిళ్ల గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు,పేరాల మహేశ్వర రావు మాట్లాడుతూ సర్వేనెంబర్ 390 లో ఉన్న రైతులు భూమిని నమ్ముకున్నటువంటి రైతులు ఎలాంటి నష్టపరిహారం అందక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనేక విధాలుగా సర్వేనెంబర్ 390 లో గల రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని పలు దఫాలుగా ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును రైతులు వేడుకోగా వాళ్ల బాధల్ని అర్థం చేసుకున్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి సర్వే నంబర్ 390 కి సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించలేక పోగ పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు.ఒకరి భూమిలో మరొకరికి భూమి రాసి గొడవలు సృష్టించిందని అలాగే రైతుకు ఉన్న భూమిని కుదిస్తూ స్థానికేతరులకు రాసుకున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందల రూపాయల కే గ్యాస్ సిలిండర్,తాజాగా రైతును అప్పుల ఉబిల్లోనుండి కాపాడుతూ మొదటి దఫా లక్ష్య రూపాయలు,రెండో దఫా లక్షన్నర రూపాయల రుణ మాఫీ చేస్తూ ఏ రాష్ట్రం చేయని సాహసం చేసి రైతుల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని తాజాగా నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ కల్పనే ధ్యేయంగా జాబ్ క్యాలండర్ విడుదల చేసిందని అన్నారు.రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర మాట్లాడుతూగత బి అర్ ఎస్ ప్రభుత్వంలో భూములు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదని గత బి అర్ నాయకుడు నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా ఇంట్లో కూర్చొని నకిలీ పత్రాలు తయారు చేసి రైతులను సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వ అధికారులు ను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్య పెడుతూ వచ్చాడని అన్నారు.రైతులు మాట్లాడుతూగత ప్రభుత్వంలో భూమి ఆధారంగా బ్రతికిన మాకు అన్యాయం జరిగిందనీ మాకు ఉన్న భూముల్లో వేరే వ్యక్తులకు రాశారని ఇదేంటి అని అడిగితే కేసులు పెడతామని, ఇంటి ముందర చావు డప్పు కొట్టిస్తానని,డబ్బులు రావని నన్ను కాదని ఎవరి దగ్గరికి పోయిన రానివ్వను అని భయబ్రాంతులకు గురి చేశారని అన్నారు.పట్టు వదలని విక్రమార్కుడిలా రైతుల పక్షాన నిలబడి సాధించిన తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అచ్చంపేట నూతన రెండవ ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నూతన రెండవ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఇందిరమ్మను శనివారం కాంగ్రెస్ నేతలు కలసి శాలువాతో సన్మానించారు. అనంతరం పేద ప్రజలకు ఉండగా నిలవాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్,నేతలు బి.శ్రీను, సుధాకర్ (బాబు),ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం



కాంగ్రెస్ నేత దరువు అంజన్న ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన నిరంతర పోరాటానికి న్యాయం లభించిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి శాసనసభలో ప్రకటన చేయడం అభినందనీయం అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లో కూడా మాదిగ,మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు జోహార్లు అర్పించారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదములు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా

ప్రజా గొంతుక న్యూస్ ఆత్మకూరు (ఎం)

మోట కొండూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుకూలంగా తీర్పు ఇచ్చిన శుభ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు . 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా ఉందని అన్నారు .



## విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో,విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని లిసిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ కోరారు,అశ్వాపురంలో సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వాపురం మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో అధిక వర్షాల వల్ల డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, లాంటి విషజ్వరాల సంఖ్య అధికంగా ఉన్నాయని 24 గ్రామ పంచాయతీల్లో తక్షణమే హెల్త్ క్యాంపు నిర్వహించాలని కోరారు, డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగాయని, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, వేల్పుల మల్లికార్జున్,సిపిఐ అశ్వాపురం మండలం సహాయ కార్యదర్శులు,ముత్తబోయిన వెంకటేశ్వర్లు,మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్ సాయి,అక్కెనపల్లి నాగేంద్రబాబు,ఇరుగు శ్రీకాంత్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నుముక - శ్రీరాములు అందెల

జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు అందెల
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 03 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినటువంటి జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి శ్రీరాములు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని ఇవాళ రంగారెడ్డి జిల్లాలో పార్టీ ఇంత పటిష్టంగా కావడానికి గల ముఖ్య కారణం గత ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి కార్యకర్తలే అని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో పని చేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు అయ్యేంతవరకు ప్రజల తరఫున పోరాడుతూనే ఉండాలని, రానున్న ప్రతి స్థానిక సంస్థ ల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని, అలాగే రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.



## సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెంటనే అమలు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు స్వాగతనీయంఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన స్వాగతిస్తున్నామని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు.నవంబర్ 29, 2014న ఎస్సీ వర్గీకరణ చేయాలని, నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి,ఎస్సీ వర్గీకరణ చేయాలని కేంద్రానికి పంపినట్లు నామ తెలిపారు."అయితే ఆ తీర్మానం పైన కేంద్రం స్పందించలేదు"అని తెలిపారు.నాడు కెసిఆర్ ప్రధానమంత్రి కి అనేక లేఖలు కూడా రాశారని నామ పేర్కొన్నారు.కాగా,17వ లోక్ సభ లో తాను ఎంపీ గా ఉన్న సమయంలో విభజన హామీలు నెరవేర్చాలని, వెనుకబడిన కులాల జనగణన, బిసిలకు కేంద్రం తో మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్స్ పెంపుదల కోసం పోరాటం చేశామన్నారు. వర్గీకరణ తో వారి జనాభా ప్రకారం చట్టబద్దమైన ప్రయోజనాలు అందేలా, వెనుక బాటుదనాన్ని దూరం చేసేందుకు దోహదపడుతుందన్నారు.అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అంశం పైన పలుమార్లు లోక్ సభలో మాట్లాడాన్నరు. చాలా ఏండ్లుగా పెండింగ్ లో ఎస్సీ వర్గీకరణ గురించి సభలో చర్చించాలి అని నాడు ఉభయ సభల్లో బిఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారన్నారు.అందుకు నిరసనగా ఉభయ సభల్లో బిఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేయడంతో పాటు "పార్లమెంట్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేము నిరసన వ్యక్తం చేశామని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణ పై సమాజంలో సమానత్వాన్ని తీసుకువస్తుందని, న్యాయం సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని నామ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ ప్రస్తావన

అమలుపై హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకుడు డాక్టర్ ముప్పిడి రవి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 3 ప్రజాగొంతక ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేస్తానని ఇచ్చిన హామీకి కోమటిరెడ్డి బ్రదర్స్,నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు డాక్టర్ ముప్పిడి రవి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తే నేటికీ తుది ఫలితం రావడం హర్షణీయం అని, వచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం అమలు విషయం కూడా పారదర్శకంగా జరిగే విధంగా చేయాలని ఒక ప్రకటనలో కోరారు.



## శ్రావణ మాసం అన్ని శుభ కార్యాలకు శుభ ప్రదం

ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక జేఏసీ అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ
ప్రజా గొంతుక న్యూస్,



సూర్యాపేట: శ్రావణ మాసం అన్ని శుభకార్యాలకు శుభ ప్రదమైనదని ఈనెల 5 నుంచి శ్రావణం ప్రారంభమవుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక జేఏసీ అధ్యక్షుడు, స్థానిక సూర్యాపేట శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం అర్చకులు, వలివేటి వీరభద్ర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనువైన మాసం శ్రావణమాసం ఈ మాసంలో నిర్వహించే ప్రతి కార్యం వల్ల శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని ఈ నెలలో ప్రతి శుక్రవారం మంగళవారం వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం ముఖ్యమైనది ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వ్రతం ఆచరించాలని శాస్త్రాలు చెప్తున్నాయని అమ్మవారిని పూజిస్తే సిరిసంపదలు శాంతి సంతోషం ప్రేమ శక్తి లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారని చెప్పారు. ఈ మాసంలో ఆచరించాల్సిన మరో వ్రతం మంగళ గౌరీ వ్రతం నాగుల చతుర్థి పుత్రదా ఏకాదశి రాఖీ పౌర్ణమి కృష్ణాష్టమి పోలాల అమావాస్య పర్వదినాలు ఈ మాసం సొంతం శ్రావణమాసంలో నిర్వహించే ప్రతి పూజకు విశేష ఫలం దక్కుతుందని పేర్కొన్నారు. ఈ మాసంలో శుక్రవారం ప్రత్యేక స్థానం ఉంది అందుకే శుక్రవారం రోజు లక్ష్మి అమ్మవారిని పూజిస్తే అష్టలక్ష్మిని పూజించిన ఫలితం దక్కుతుంది ఈసారి శ్రావణమాసంలోఐదు సోమవారాలు ఐదు మంగళవారాలు, నాలుగు శుక్రవారం వస్తున్నాయని తెలిపారు.

# సూర్యాపేట జిల్లా నాలుగు నియోజకవర్గాల, పట్టణల అధ్యక్షుల అవగాహన సదస్సు

## ఆగస్టు 15 తరువాత నూతన జిల్లా కమిటీ ఎన్నికకు సన్నాహాలు

### బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు బిషప్ దుర్గం ప్రభాకర్





ప్రజి గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రం సూర్యాపేట గోపాలపురం నందు స్థానిక సంఘ కాపరి రెవ. డా.పి.జాన్ మార్క్ డబ్ల్యూ. యం. ఇ.చర్చిలో సూర్యాపేట

జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, నియోజకవర్గ పట్టణ అధ్యక్షుల ముఖ్యుల సదస్సు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఆగస్టు 15 తరువాత సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు (మన్నా చర్చ్ ) పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోనూ ప్రపంచమంతట క్రైస్తవ్యానికి విరుద్ధంగా జరుగుచున్న పరిస్థితులను స్థానికముగా ఉన్న సంఘములను తెలియని వ్యక్తులు సంఘానికి సంబంధం లేని వ్యక్తుల ద్వారా వచ్చే ఇబ్బందులను ఎదుర్కొనుటకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సులో అభిషేకించబడి దేవుని ద్వారా తెలుపును పొంది జిల్లా వ్యాప్తంగా ఎంతో కష్టపడి దర్శనముతో సంఘములను ఏర్పాటు చేసుకొని సేవ జరిగిస్తున్నటువంటి సంఘ సేవకులు సంఘ కాపరులు సంఘ నాయకులు ఈ కష్ట సమయంలో సంఘవిద్రోహ శక్తుల ద్వారా వచ్చే ఇబ్బందులు ఎదుర్కొంటూ సంఘాలను కుటుంబాలను ఏ విధంగా కాపాడుకోవాలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన అధ్యక్షులు మాట్లాడిరి ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గబ్రీయల్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా, హుజూర్నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ. డా. మీసా దేవసహాయం, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బ్రదర్ మందుల బాబు రావు, రెవ. డా. మిట్టగడుపుల హోజర్య,ధరవత్ లాకు నాయక్,బ్రదర్ వి. పి. దానియేలు, పాస్టర్ మాడుగుల సుందర్ రావు, తలకప్పల దయాకర్, రాజేష్, జాన్ పాల్,బొజ్జ ప్రశాంత్, రవి కాంత్, ఉటుకూరి రాజు,మరి కొంతమంది దైవజనులు పాల్గొన్నారు

# ఘనంగా అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల దినోత్సవం



ప్రజగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

వీణవంక మండల లో అంగన్వాడి కేంద్రంలో మండల సెక్టార్ ఇంచార్జ్ శ్యామల దేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ ఒరేం.శ్రావణి తల్లిపాల దినోత్సవాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యమని ప్రతి ఒక్కరూ పుట్టిన పాపకు తల్లిపాలనే తాగించాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

గోపాల్ పేట:- ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపిన నేపథ్యంలో మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ, నరేంద్ర మోడీ చిత్రపటానికి ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా పార్టీ కో కన్వీనర్ గట్టు స్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం వలన ఈ విజయం సాధించగలిగాము సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పుతో ఎస్సీ కులాల, తెగల రిజర్వేషన్ల వర్గీకరణపై బిగుసుకున్న పీటముడి విడిపోయిందని హర్షం వ్యక్తం చేశారు. అసమానతలు లేని సమాజం రూపొందాలని మాదిగల దండోర ఉద్యమం వాదించిందని, న్యాయం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య వెంకటస్వామి, కె చెన్నయ్య, బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, అరవింద్ రెడ్డి, బుడగజంగం అధ్యక్షులు సిరిగిరి మన్యం, అశోక్ రెడ్డి, సురేష్ గౌడ్, శివ, నారాయణ, సత్యం, బాలస్వామి, శ్రీను, దశరథం, వెంకట్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు



# తగ్గించిన ఆస్తి పన్నును అమలు చేయాలని బిజెపి డిమాండ్

## బీజేపీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు

### ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గత సంవత్సరం తేది.21.08.2023 న కమీషనర్ మూడు ప్రాంతాలకు ( బాచుపల్లి, ప్రగతి నగర్, నిజాంపేట్) వేరువేరుగా వున్న ఆస్థి పన్నును అందరికీ ఒకే విదంగా అమలు అయ్యేలా కౌన్సిల్ లో ఆమోదించబడి 01.04.2024 నుండి మున్సిపాలిటీలోని మూడు ప్రాంతాలకు మూలధనం మీద 0.12 పైసా వసూలు చేస్తామని పత్రికా ప్రకటన ఇవ్వటం జరిగింది.నాలుగు నెలలు గడిచిన ఇప్పటికీ ఈ విధానం అమలు చేయకుండా పాత పద్దతిలోనే బాచుపల్లి ప్రాంతం వారికి 0.25 పైసా ఆస్థి పన్నును వసూలు చేస్తున్నారు.ఒకే మున్సిపాలిటీ లో వున్న వారు వేరు వేరు గా ఆస్థి పన్నులు విధించటం వల్ల బాచుపల్లి ప్రాంతం వారు .0.25 పైసలు చెల్లించాలిసి వుంది... ఇది నిజాంపేట్ తో పోల్చితే 0.10 పైసలు, ప్రగతినగర్ తో పోల్చితే 0.13 పైసలు ఎక్కువగా ఉన్నది. గతంలో కూడా బీజేపీ ఈ అస్తవ్యస్తమైన ఆస్థి పన్ను విధానం మార్చాలని కార్పొరేషన్ పరిధి లో అన్ని ప్రాంతాలకు ఒకేలాగా ఆస్థి పన్ను వుండాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేసి పాటు ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ,ఉపాధ్యక్షులు రెపన్ కాశి , బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు శివ ప్రసాద్, అశోక్ నాయక్ ,రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు ,జిల్లా నాయకులు పద్మ ప్రసాద్, సైదులు, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కిరణ్,ఎస్సి మోర్చా అధ్యక్షుడు దినేష్, సెక్రటరీ కుమార్ గోదాసి, ఎగ్జిక్యూటివ్ మెంబర్నారాయణ మూర్తి ,సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి,అజయ్ కుమార్ రెడ్డి, జోసఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# తండ్రి ఉపాధ్యాయుడిగా పని చేసిన పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ వితరణ



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో 1952 నుండి 1958 వరకు ఉపాధ్యాయునిగా పనిచేసిన తమ తండ్రి కీ.శే దేవుళ్లపల్లి సాంబశివరావు శత జయంతి పురస్కరించుకొని వారి పెద్ద కొడుకు శివప్రసాద్ కూతురు ప్రాథమిక పాఠశాలకు 30 వేల విలువచేసే వాటర్ ప్యూరిఫైడ్ ను జల వితరణగా ఇవ్వడం జరిగినది మరియు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు 8వేల రూపాయల కరెంటు ఎర్త్ ఫిట్టింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారి కొడుకు మాట్లాడుతూ మా తండ్రి శాయంపేట పాఠశాలలో చాలా సంవత్సరాలు పనిచేశారని విద్య పట్ల వృత్తి పట్ల నిబద్ధత పేద పిల్లలకు అండగా ఉంటూ వృత్తిని దైవంగా భావించారని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ బాలగంగాధర్ రాజు, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ లతారెడ్డి, ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ వైస్ చైర్మన్ లు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆ పేరు మార్చవద్దు

కుంచం కృష్ణారావు డిమాండ్....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించవద్దు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు విజ్ఞప్తి.భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు. ఆ మహనీయుడు జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారిని సముచిత రీతిలో గౌరవించుకుంటున్నాము. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించిన విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని భావించడం ఏమాత్రం సబబు కాదు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం. అందులో ఎంత మాత్రం సందేహం లేదు. ప్రతాప్ రెడ్డి ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదు. సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా కొత్త ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని, అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ఆర్యవైశ్యులందరూ సంఘటితమై, ప్రభుత్వం ఇట్టి ఆలోచనను విరమించుకునే వరకు ఉద్యమం చేపడతామని కృష్ణారావు తెలియజేశారు.

## మహిళలు శక్తివంతులు కావడమే ప్రధాన లక్ష్యం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం భారతి మండల సమాఖ్య నందు మహిళా శక్తి కింద గేదలు పెంపకం గురించి లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో, జిల్లా డిపిఎం మునిగాల దయాకర్, మాట్లాడుతూ మహిళా శక్తి ప్రోగ్రాం కింద గేదెల కోసం రుణ సౌకర్యం గురించి వివరించినారుఅదేవిధంగా వెటర్నరీ డాక్టర్ శ్రీమతి శ్రీ మమత లబ్ధిదారులకు గేదెల కొనుగోలులో ఎంపిక విషయాల దగ్గర నుండి గేద యొక్క పోషణ మరియు పశుగ్రాసం నిర్వహణ విధానాల గురించి సభ్యులకు వివరించినారుఈ కార్యక్రమం లో డీపీఎం దయాకర్ సార్, వెటర్నరీ డాక్టర్ శ్రీ మమత , %ూ్రావీ% శ్రీనివాస్, సిసిఎస్ రవీందర్, ఏకంబ్ర%శీ%, మాణిక్యం, వెంకటయ్య , వివో ఎ స్ ఏకంబ్రాం, వెంకటరమణ , దివ్య, మధుకర్ మరియు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు



## ఆదర్శప్రాయుడు ఆ హెల్త్ సూపర్వైజర్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొణిజర్ల బదిలీ అయిన హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు ఉద్యోగ బాధ్యతలు పలువురు ఉద్యోగులకు ఆదర్శం.

గత 15 సంవత్సరముల పైగా మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెల్త్ సూపర్వైజర్ గా బాధ్యతలు, బాధ్యతగా నిర్వహించి అన్ని గ్రామాల ప్రజలతో మమేకమై వారి అనారోగ్య సమస్యలను సకాలంలో గుర్తించి ఈ రోజుల్లో వచ్చే లైఫ్ స్టైల్ డిసీజెస్ అయినా షుగర్ బీపీ అధిక బరువు గుండె జబ్బులసకాలంలో గుర్తించి వైద్య సహాయం అందించడంలోనూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించడంలోనూముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్ లో చదువుకునే విద్యార్థుల్లోఫిట్నెస్ శారీరక వ్యాయామం వారి ఆరోగ్యం పై సదా అప్రమత్తంగా ఉంటూ విద్యార్థుల్లో మానవతా విలువలు వ్యక్తిత్వ వికాసం నైతిక విలువలు నేర్పిస్తూ అవకాశమొచ్చినప్పుడల్లా విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్య అవగాహన కల్పించుతూ, మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ లో సభ్యులుగా, మరియు కోచ్ గా ఉంటూ ఎంతోమంది,విద్యార్థులకు ప్రజలకు స్విమ్మింగ్ పై శిక్షణ అభిరుచిని కల్పించడం జరిగింది. ప్రజలందరికీ తెలుసు ముఖ్యంగా కరోనా సమయంలో ఆశా కార్యకర్తలకు గ్రామపంచాయతీ సిబ్బందికి, ఆరోగ్య సిబ్బందికి ప్రజలతో మమేకమై వారికి జీవితంపై ఆశను కల్పించడం జరిగింది.ఇలా ప్రతి ఆరోగ్య కార్యక్రమంలోనూ పాల్గొంటూ, ప్రభుత్వము ద్వారా అందించే వైద్య ఆరోగ్య కార్యక్రమాల్ని ప్రజలలోకి చురుకుగా తీసుకొని వెళుతూ ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొణిజర్ల బదిలీ అయిన సందర్భంగా వివిధ గ్రామపంచాయతీల ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు, అధికారులు అనధికారులు ఉపాధ్యాయులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.









## తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యము



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఎం)

ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ టీకాలు వేశారు . ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం మమత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లులను కోరారు . తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం అని అన్నారు . పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సాంబులమ్మ , ఆశా కార్యకర్త రజిత , అంగన్వాడి టీచర్ , ఆయా , చిన్న పిల్లలు , గర్భిణీ స్త్రీలు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు .

## పత్తిపాక గ్రామంలో ఉచిత మధుమేహ మరియు కంటి పరీక్షలు



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట 03/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మరియు పాఠశాల విద్యార్థులకు ఉచిత మధుమేహ,కంటి పరీక్షలు, బీపీ షుగర్ నిర్ధారణ చేశారు. పరీక్షలు జరిపిన అనంతరం ఎవరికైనా అనారోగ్య సమస్య ఉంటే అందుబాటులో ఉన్న హాస్పిటల్ కి వెళ్లి వైద్యునికి చూపించుకోవాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామాలలో ఉచిత పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కే నిర్మల, సెక్రటరీ కే ప్రభాకర్, ట్రెజరర్ కిరణ్మయి, జిల్లా లియో చైర్ పర్సన్ సుభాష్, జాయింట్ ట్రెజరర్ మోహన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 03/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రతిపా గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల 2003-2004 లో 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు పల్లెబోయిన కరుణాకర్ తండ్రి సాయిలు ఇటీవల మృతి చెందారు విషయం తెలుసుకున్న తోటి మిత్రులు అందరూ కలిసి తమ వంతు సాయంగా 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో స్నేహితులు పెండెల ప్రవీణ్, శ్రీనివాస్, వేణు శ్రీనివాస్, సుమన్,శివాజీ,పరిపూర్ణచారి,ప్రశాంత్,బంక ప్రవీణ్,తిరుపతి,మహేందర్ అందరు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నాగపురి కిరణ్



పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాప్రభుత్వం.. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ నియోజకవర్గం , బచ్చన్నపేట మండలం , ఇటిక్యాలపల్లి గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన కొలుగూరి రామచంద్రయ్య కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 58,500 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు వారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు బిఎ లింగం, బైరగోని కనకయ్య గౌడ్, కొలుగూరి రాములు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాక కిష్టయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాజు, నాయకులు బోడిగం చంద్రారెడ్డి, గొరుగు మల్లేశం, నాగమల్ల స్వామి, కోటగిరి అంజయ్య, కొలుగూరి భైరగోని మల్లేశం, యూత్ నాయకులు బండారి సతీష్,రాజుగౌడ్, ఉదయ్, నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ డివైఎఫ్ఐ సంఘల ఆధ్వర్యంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ,, ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్ భవనం శిథిల వ్యవస్థలో ఉంది అది గట్టిగా వర్షాలు ఎప్పుడు కరిస్తే అప్పుడు కుప్పకూలిపోయే పరిస్థితిలో ఉంది కానీ ఇప్పటికి కూడా జిల్లా కేంద్రంలో ఉండేటువంటి అధికారులు ఎవరూ కూడా హాస్టల్ తనిఖీలు చేయకుండా విద్యార్థుల సమస్యలు తెలుసుకోకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అదేవిధంగా విద్యార్థులకు భోజనాలు కూడా కడుపునిండా పెట్టటం లేదు విద్యార్థులు వారి కడుపులను కొడుతున్న పరిస్థితి ఉంది వీటన్నింటి సమస్యల పైన హాస్టల్ వార్డెన్ కు చెప్పుకుందాం అంటే అందుబాటులో లేనటువంటి పరిస్థితి ఉంది ఈ వార్డెన్ హాస్టల్ కి ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడు విధుల్లో ఉన్నాడో లేడో కూడా తెలియని పరిస్థితి ఉంది కాబట్టి విద్యార్థులు హాస్టల్ వార్డెన్ కు పలుమార్లు ఫోన్ ద్వారా సమస్యలను చెప్పడం కోసమై ఫోన్ చేస్తే నేనేం చేయాలి అనటం మరియ హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తాయి కనీసం హాస్పిటల్లో చూపించే పరిస్థితి కూడా లేదు విద్యార్థులతో మాట్లాడే పరిస్థితి లేదు కాబట్టి ఈ యొక్క నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యార్థులకు నూతన భవనాన్ని ఏర్పాటు చేసేంతవరకు విద్యార్థులకు అద్దె భవనంలో ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలపై స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా వెళ్లాలని వారు అన్నారు లేనిపక్షంలో అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి,సురేష్ నాయకులు కుమ్మరి నవీన్,గుద్దల సిద్దార్థ్, రాజు, రామ్.చరణ్,రోహిత్,నితిన్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కళాశాల



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరచుకోవడం వల్ల మనం ఆరోగ్యవంతులుగా ఉంటామని, అందువల్ల మన పరిసరాలను శుభ్రపరచుకొని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయిన రైతులు మళ్లీ రుణం తీసుకోగలరు

పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సీఈఓ రాజమోహన్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 03/08

హనుమకొండ జిల్లా మండలంలోని గ్రామాలలో రుణమాఫీ అయినటువంటి రైతులు మళ్లీ రుణం తీసుకోవడానికి అవకాశం ఉందని పిఎసిఎస్ చైర్మన్ తెలిపారు రుణం కావలసిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ 1బి పహాని పట్టాపాసు బుక్ జిరాక్స్ రెండు ఫోటోలు, తీసుకువచ్చి రుణం తీసుకోగలరని పిఎసిఎస్ సిఈఓ రాజమోహన్ తెలిపారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుండి బచ్చన్నపేటకు బస్సు సర్వీసును పునరుద్ధించాలి

రవాణా కొనసాగించాలని డిపో మేనేజర్ కు వినతి.
ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటగత నాలుగు సంత్సరాలుగా రాకపోకలు బంధైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుండి బచ్చన్నపేట కు వచ్చే బస్సును మళ్ళీ పునరుద్ధించాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోచంపల్లి నాగరాజు,అఖిల్ మాల,పొన్నం శ్రీకాంత్ లు కలిసి గజ్వేల్ ప్రజ్ఞపూర్ బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సంవ్సరాలుగా మన్సాన్ పల్లి లింగంపల్లి పడమటి కేశ్వాపుర్ కొన్నే గ్రామాల నుండి చదువు కొరకు బచ్చన్నపేట జనగామ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు అలాగే ప్రయాణికులకు బస్సులు లేక చాల ఇబ్బందులకు గురవుతున్నారు, అని అలాగే మన్సాన్పల్లి నుండి గజ్వేల్ కు వెళ్ళే కళాశాల విద్యార్థులు కూడా చాల ఇబ్బందులకు గురవుతున్నారు అని డిపో మేనేజర్ వెంటనే స్పందించి బస్సులు నడిపేల చూడాలని వారు అన్నారు.

# ప్రభుత్వం మారిన అధికారులు మారడం లేదు

ఉన్నోడికి ఒక న్యాయం లేనోనికి ఇంకో న్యాయం
మున్సిపల్ కమిషనర్ తీరు మారాలి
అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మిస్తే రెండో అంతస్తుకు అనుమతులు లేవనడమేంటి
అధికారులు కావాలనే పేదలను ఇబ్బందులు పెడుతున్నారు
విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ఆవేదన
రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 03 (ప్రజా గొంతుక )



ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..కొత్తూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మించుకున్న పేదలు ఇప్పుడు రెండో అంతస్తు నిర్మించుకుంటుంటే మున్సిపల్ కమిషనర్ అనుమతులు లేవని నిర్మాణాలను ఆపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల తీరు సమంజసంగా లేదని ఆయన విమర్శించారు. అనుమతులు లేకుండా భవనాల నిర్మిస్తున్న మున్సిపల్ కమిషనర్ కు చీమకుట్టినట్టైనా లేదని హెచ్చరించారు .అసైన్డ్ భూముల్లో ఇల్లు నిర్మిస్తున్నా పట్టించుకోరే అధికారులు పేదల విషయంలోకి వచ్చేసరికి అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాపోయారు. మున్సిపల్ కమిషనర్ పేదల పట్ల పక్షబాత ధోరణిని చూపిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదలకు విరుద్ధంగా అధికారులు ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ.

**ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, క్రీడా పాఠశాలకు ఎంపికైంది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం నిర్వహించిన వివిధ పోటీల్లో ఆమె మండల, జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో 7 అంశాల్లో ప్రథమంగా నిలిచి, ఆదిలాబాద్ జిల్లాలోని క్రీడా పాఠశాలకు కేటాయించబడింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. చదువుతోపాటు ఆటల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక కాబడిన అభిజ్ఞను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్, కె. శ్రీవాణి, పాఠశాల చైర్మన్ స్వరూప, అమ్మాయి తండ్రి పెంతల రమేష్, మాజీ సర్పంచ్ కొంకటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి సతీష్, గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు రెగ్యులర్ సిలబస్ తో పాటు క్రీడా పాఠశాల, నవోదయ, గురుకుల, ఆదర్శ, సైనిక్ స్కూళ్ల ప్రవేశ పరీక్ష కోసం అదనపు సమయం కేటాయించి, ప్రిపేర్ చేస్తున్నామన్నారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




మధిర మండలం మాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో మాటూరుపేట అంగన్వాడి సెంటర్ నందు ఘనంగా తల్లిపాల వారోత్సవాలు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కాన్పు అయిన వెంటనే శిశువుకు తల్లిపాలు తాగించాలని. మొదటగా వచ్చిన తల్లిపాలలో రక్షణ కవచాలు, శిశువుకి వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఇమ్యూనో గ్లోబిన్స్ ఉండటం వల్ల శిశువు మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా ఉంటారని, ఎలాంటి అనారోగ్యాలు రావని, చిన్న చిన్నవి వచ్చినా తట్టుకునే శక్తి ఉంటుందని తెలియపరిచారు.బాలింత గా ఉన్నప్పుడు ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్నటువంటి ద్రవపదార్థాలు, పాలు పాల పదార్థాలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని తద్వారా బిడ్డకు పాలు ఎక్కువగా వస్తాయని ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఎహె ఇ ఓ శరత్ బాబు హెల్త్ సూపర్వైజర్స్ నిర్మల జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్ అన్నపూర్ణ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసిబి తనిఖీల్లో అవినీతి చేప...

ప్రజా గొంతుక కాల్వ శ్రీరాంపూర్ ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో కాడం తిరుపతి నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఎ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్ లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులోని సర్వే నంబర్ 645/అ లో 28 గుంటల భూమి కాడం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది. పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగినా రెవెన్యూ అధికారులుస్పందించకపోవడంతో జిల్లా అధికారులను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది.గతంలో పలుమార్లు వీఆర్ఎ మల్లేశం కుమారుడు విష్ణు కు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు. ఈ మేరకు శనివారం తిరుపతి నుండి 10000 నగదుతీసుకుంటుండగా తాసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఎ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్ పాష లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసిబి తనిఖీల్లో ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, సీఐ కృష్ణకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని చిన్న కొండూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజున ఘనంగా తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు,తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ సువర్ణ అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే మాధవి బి విజయలక్ష్మి ఈ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు తప్పక హెల్మెట్ ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తండ్రుల మీద కేసులు తప్పవు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు. ప్రజారక్షణనే మా విధి నిర్వహణ అంటున్న.అశ్వాపురం ఎస్సై తిరుపతిరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట వద్ద ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తప్పక హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే వాహనదారుడు మద్యం సేవించి వాహనాలు నడపరాదని 90 శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని బ్రీత్ అనలైజర్ తో చెకప్ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వాహనదారులకు అనేక సూచనలు చేశారు ఈ తనిఖీల్లో అశ్వాపురం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు సన్మానం





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఎంపీటీసీ జడ్పిటిసిల పదవీకాలం ముగియడంతో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ లతో పాటుగా ఎంపీఒ గా మండలానికి విశిష్ట సేవలు అందించిన జి. ముత్యాలరావును ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి ఘనంగా సత్కరించారు.ఈసందర్భగా అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మన మండలంలో ప్రజాప్రతినిధులు అందరు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి, మండలంలో జరిగిన అభివృద్ధి కి తోడ్పడ్డారని, గడచిన కాలంలో వచ్చిన కరోనగాని,గోదావరి వరదల సమయంలో ప్రజల వెంటే ఉంటూ వారికి కావలసిన సదుపాయలు కల్పించటంలో ముందుండి నడిపించారని, ప్రభుత్వ అధికారులకు ప్రజలకు వారధిలా వుండి ప్రజా సమస్యల పరిస్కారా దిశగా పనిచేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, పార్టీ ఉపాధ్యక్షులు తునికి కామేష్, మాజీ మండల కార్యదర్శి కణితి లక్ష్మణ, పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, పోడియం సుబ్బారావు, అల్లాడి వెంకట్, బొల్లి శేఖర్, కొండపల్లి నరేంద్ర, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.ఆదివాసీ ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో....దుమ్ముగూడెం మండల ఆదివాసి ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ ఎంపీడీసీలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు కొమరం దామోదరం మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలను పరిష్కరించి ఎంపీపీ హోదాలో నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి, కరోనా, గోదావరి వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలకు అనేక సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముర్రం వీరభద్రం, కుంజ శ్రీనివాసరావు, సరియం కోటేశ్వరరావు, కనితి రాముడు, సోయం కామరాజు, తెల్లం హరి కృష్ణ, వరుస ముద్రరాజు, సోదె మల్లు దొర, తెల్లం రామకృష్ణ, కోడి చంటి, పోడియంసుబ్బారావు, తనికి కామేష్, కురసం రవి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసినా అమడాపురం రాజు గౌడ్

ప్రజా గొంతుక /రంగా రెడీ జిల్లా బ్యూరో

తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన అమడాపురం రాజు గౌడ్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హెల్త్ కార్డుల ద్వారా న్యాయవాదుల కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్ శనివారం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీ రాజ్ కుమార్ మాట్లాడుతూ, హెల్త్ కార్డుల ద్వారా న్యాయవాదుల కుటుంబ సభ్యులకు 2 లక్షల వరకు వైద్య సదుపాయం, న్యాయవాదికి 10 లక్షల ప్రమాధ భీమా వర్తిస్తుందని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవీ రాజ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, న్యాయవాదులు పెగడ శ్యాం సుందర్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్, ఆకుల ప్రభాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన దయాకర్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండలో ఎంపీడీవో పదవి విరమణ పొందడంతో నెక్కొండ ఎంపీడీవో కాలి అయినందున ఇటీవల బదిలీపై నెక్కొండ మండల పరిషత్ సుప్పండెంట్ గ వచ్చిన గడ్డం దయాకర్ కు జిల్లా అధికారులు నెక్కొండ ఎంపీడీవో గా బాధ్యతలు ఇచ్చారు శనివారం ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన దయాకర్ ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు దయాకర్ ను అభినందించారు

# ఎల్ఐసి తోడు నీడ కాంపిటీషన్ విజేతల ఆత్మీయ సమ్మేళనం...

రాములోరి దేవాలయానికి ఎల్ఐసి కూల్ వాటర్ డిస్పెన్సర్ బహుకరణ...

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఎల్ఐసి (జీవిత బీమా సంస్థ) ఆధ్వర్యంలో రూ 50 వేల విలువగల బ్లూ స్టార్ కూల్ వాటర్ డిస్పెన్సర్ ను విరాళంగా బహుకరించారు. అదేవిధంగాశనివారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ మండపంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజనల్ ఆఫీసు వారు తోడు నీడ అనే కాంపిటీషన్ నిర్వహించి విజేతలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి 400 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.సీనియర్ డివిజనల్ మేనేజర్ శ ఎస్ వి ప్రసాదరావు, మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆర్ కె శ్రీనివాస్,మేనేజర్ సేల్స్ రాజేష్ కన్నా హుజురాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్మానుయేల్, హుజురాబాద్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి సమ్మయ్య, లియాఫీ నాయకులు పంజాల ప్రభాకర్, చందుపట్ల నరసింహారెడ్డి బాలసాని రవీందర్, ముకిరాల సంపత్ రావు, కొండా తిరుపతి, ఆదిలాబాద్ నిర్మల్ కరీంనగర్ జిల్లాల నుండి 400 ఏజెంట్ మిత్రులు అర్హత సాధించిన వారికి సన్మానం వేద ఆశీర్వచనము కార్యక్రమము నిర్వహించారు.





## బత్తెనపల్లి.బట్టిగూడెం గ్రామాల్లో వైద్య శిబిరం.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మారుమూల బత్తెనపల్లి. బట్టిగూడెం గ్రామాల్లో డాక్టర్ దివ్య నయన. యమ్ సి హెచ్ పి ఓ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం ను నిర్వహించారు.గ్రామం లో గర్భిణీ స్త్రీలను పరీక్షించారు.చిన్న పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వెయ్యడం జరిగింది. జ్వర బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది.102 మందికి సాధారణ వ్యాధుల కు మందులు ఇవ్వడం జరిగినది.అందరూ.కాచి చల్లార్చిన నీళ్లు త్రాగాలి.నీటి నిల్వలు లేకుండా చూడాలని.ఆశా యాంటి లార్వలు తెమీఫోస్ ద్రావణం చల్లా లని అందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలి.జ్వరం వచ్చిన వెంటనే ఆశా రక్త పూతలు తీసి, వారిని ఆసుపత్రి కి పంపించాలి అనిఆదేశించారు.ఇంటి,ఇంటి కి తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ బాబురావు,యమ్ హెల్ హెచ్ పి సంధ్యయమ్ పి హెచ్ ఏ కవిత,హెల్త్ అసిస్టెంట్స్ వరప్రసాద్ వేణు,సుబ్బారావు.ఆశా కార్యకర్త జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ...

### సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

### ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు .నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రోత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ %ఽఽ.ఎఎశ్రీఖ్.వశ్రీఖఅస్త్రుఖఃఖ.స్త్రశీజ.ఱఆ% ద్వారా లేదా %తీశీతీ-తీవజవ్వశ్రీఖఅస్త్రుఖఃఖ.స్త్రశీజ.ఱఆ% మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు, బి.గంగయ్య, వి.హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎన్ఆర్ఎఫ్ అందజేత.

ప్రజా గొంతుక న్యూస్/ జూలపల్లి

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మణ్ కాలేయ సంబందిత వ్యాధితో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా అతనికి లివర్ మార్పిడి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో వారి ఆరోగ్య సమస్యలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవతో మంజూరు అయినా మూడు లక్షల రూపాయల పిఎంఎన్ఆర్ఎఫ్ లెటర్ ని శనివారం రోజున సురేష్ రెడ్డి గుమ్మడి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్బంగా లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ ,తీగల అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి...

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మార్చి 2025 నాటికి ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**





రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫిల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్కూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్య వేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రొ సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కేరళ వరద బాధితులను ఆదుకోవాలి

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కేరళ రాష్ట్రం వయనాడులో సోమవారం అర్ధరాత్రి వర్షం చేసిన ప్రళయ నాదానికి ఊళ్ళకు ఊర్లు స్మశానాలు అయ్యాయని, కొండలు అమాంతం వచ్చి ఇళ్లను కబళించాయని వందలాదిమంది చనిపోయారని,ఈ విపత్తు నుండి క్షతగాత్రులను, ప్రజలను కాపాడాలని, బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున కేరళ వరద బాధితుల సహాయార్థం జమ్మికుంటలో విరాళాల సేకరించి వాసుదేవా రెడ్డి మాట్లాడారు.జడివానకు ముంచెత్తిన వరదలకు తోడు కొండచారియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వాయనాడుజిల్లా బిక్కుబిక్కుమంటూ వనిగిపోయిందని, ఇప్పటివరకు 300 మంది మరణించారని, అనేకమంది గల్లంతయ్యారని సహాయక చర్యలు అక్కడి ప్రభుత్వం ముమ్మరం చేసిందని గుర్తు చేశారు. 50 శిబిరాల్లో 10,000 మంది బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకొని రాజకీయాలు మాట్లాడడం సరికాదు అన్నారు. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం మాటలకందని మహా విషాదం అన్నారు. వందలాది మంది నిద్రలోనే సమాధి అయ్యారని, మరెందరో గల్లంతయ్యారన్నారు. వందల ఇల్లు పేక మేడల కూలిపోయాయన్నారు. శిథిలాల కింద ఉండి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలివేస్తూనే ఉంటాయన్నారు. మరు భూమిని తలపిస్తున్న వైనాడు గ్రామాల్లో సైన్యం బాధితులకు బాసటగా నిలిచిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ఉదారంగా సహాయం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు జక్కుల రమేష్,చెల్పూరి రాములు, జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, చల్ల సంపత్, ప్రశాంత్, రాజేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయ పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు..

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ యెబూషి రామస్వామి హాజరయ్యారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యెబూషి రామస్వామి మాట్లాడుతూ :మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ బోనాల పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరి వరకు జరుగుతాయన్నారు వర్షాలు కురిసి పాడిపంటలు అభివృద్ధి చెంది ప్రజలు ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని గ్రామదేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ బోనాల పండుగని అన్నారు ఈ బోనాల పండుగ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యెబూషి రామస్వామి, డైరెక్టర్లు జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎం డి ఆర్ ఫౌండేషన్ చొరవ అభినందనీయం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని









ప్రారంభించిన పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మరియు జైపాల్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 03

పెద్ద సంఖ్యలో వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న స్థానికులు బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్, ఎం డి ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. జేపీ లయన్స్ క్లబ్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ మాదిరి జైపాల్, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గార్లతో కలిసి ఆయన ప్రారంభించారు. పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలు, బస్తీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చారు. ఆరోగ్యకర జీవితాన్ని గడిపేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య నిపుణులు వారికి సలహాలు, సూచనలు అందించారు. జీవన శైలిని మార్చుకోవడం, ఆరోగ్యకర ఆహార అలవాట్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యకర సమాజమే లక్ష్యంగా బిగ్ టీవీ, మెడికవర్ సంస్థలతో కలిసి ఎం డి ఆర్ ఫౌండేషన్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ రావు వెంకటేష్ జనార్ధన్ మతీన్ సాయి తేజ మధు, లయన్స్ క్లబ్, మరియు ఎం డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక ఆగస్టు 03

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో డా దాదాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దళితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల సహకారమైన సందర్భంలో దళితులతో కలిసి నాయకులు స్వీట్స్ పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ వైస్ ఎంపీపీ గంగ రమేష్ మాజీ ఎంపిటిసి జనాభాయ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 03

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్పబస్తి'లో నివసించే కర్ణాటక వాసి రాజ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం అయిదు వేల5,000 ఆర్ఎస్ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన వివిఆర్ ఫౌండేషన్ సభ్యులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ స్థానికులు రాజు సురేష్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ కవర్లను నిషేధానికి సహకరించగలరు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )

అనుముల మండలం హాలియ మున్సిపాలిటీలోని అందరు వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హాలియ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదించనైనది. కావున వ్యాపారస్తులందరూ తేదీ 10.08.2024 వరకు మీ దగ్గర ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను క్లియర్ చేసుకోగలరు. లేనియెడల తేదీ 11.08.2024 నుండి మీయొక్క షాపులలో సోదాలు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు దొరికిన షాపుల యజమానులకు10 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. కావున వ్యాపారస్తులందరూ ఇట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి సహకరించగలరని తెలియజేయనైనది. కమిషనర్ పురపాలక సంఘం హాలియా

# దోమల ద్వారా వచ్చే వ్యాదుల నివారణకు అవగాహన...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని ఆరోగ్య సిబ్బందికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సమావేశం నిర్వహించారు. డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి మాట్లాడుతూ,, ఈ వర్షాకాలంలో డెంగ్యూ మరియు దోమల ద్వారా వచ్చే వ్యాదుల నివారణకు ప్రజలు అవగాహన పెంపోందించుకొని వివిధ శాఖాలు చెపట్టే నివారణ చర్యలతో పాటు, వ్యక్తిగతంగా ప్రజల సహకారం అవసరం అని అన్నారు. అందుకే ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమలను నియంత్రించాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందు విధానం %-% ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుంది, ఇవి పగటి పూట కుట్టుతాయి. నివారణ చర్యలు దోమలు కుట్టకుండా సాక్స్, ఫుల్ హ్యాండ్ దుస్తులు వేసుకోవాలి. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, సీసాలు, మూతలు, పగిలిన కుండలు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలలో నీరు నిల్వకుండా చూడాలి. కూలర్లు, నీటి తొట్టెలలో ఉన్న నీటిని కనీసం వారానికి ఒకసారి మార్చాలి. వాటిలో దోమలు గ్రుడ్లు పెట్టి వాటి సంతతి పెంచుకోకుండా చూడాలి, తలుపులు మరియు కిటికీలకు దోమ తెరలను బిగించుకొవాలి.డెంగ్యూ వ్యాధి తొలిదశ లక్షణాలు ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం , తీవ్రమైన తలనొప్పి తలపగిలిపోతుందేమో అన్నంత తలనోప్పికళ్ళ వెనుక నుంచి నొప్పి, వాంతి, వికారం, ఒళ్ళ నొప్పులుకీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం డెంగ్యూ వ్యాధి మలిదశ లక్షణాలు కడుపు నొప్పి, ఆయాసం, పొట్టలో లేదా ఛాతిలో నీరుపోగు పడటం.విడవకుండా వాంతులు, చిగుళ్ళ వంటి బాగాల నుంచి రక్తం కావటం చర్మం మీద ఎర్రటి చుక్కల్లాంటి మచ్చలు, రక్తపోటు పడిపోవటం, అపకస్మారక స్థితికాళ్ళు , చేతులు చల్లబడటం, నిస్సత్తువ %-% అస్థిమితంప్లేట్ లేట్ లు తగ్గిపోవడం డెంగ్యూ లక్షణాలు కలిగిన వ్యక్తులు వెంటనే మీ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రుల యందు సంప్రదించాలి అని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కావు ఎలీసా టెస్ట్ లో పాజిటివ్ వస్తేనే డెంగ్యూ జ్వరంగా పరిగణించాలి. జ్వరంతో పాటు ఒంటి నొప్పులు, కంటి రెప్పల నొప్పి లాంటి లక్షణాలు ఉంటే ఎలిసా టెస్ట్ కోసం వారి రక్త నమూనాలను టి-హబ్, పెద్దపల్లి కు పంపిస్తాము అని అన్నారు. అందుకే పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ చేయాలి అని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో డా.శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారి, డా. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, డా. వాణిశ్రీ, ప్రోగ్రామ్ అదికారి, డా. కిరణ్, ప్రోగ్రామ్ అధికారి మరియు ఉమామహేశ్వర్, సి.హెచ్.ఒ లు పాల్గోన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం..



గోపాల్ పెట్:- మండలం లోని బుద్ధారం గ్రామంలో కావాలి కోదండం శుక్రవారం రోజున అకాల మరణం చెందాడు ఈ విషయాన్ని తెలుసుకున్న బుద్ధారం గ్రామ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్లాగౌడ్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్యరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తమ వంతు సహాయంగా నాలుగు వేల రూపాయలు రాచాల ఎల్లాగౌడ్ చేత మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, చాంద్ పాషా, జములయ్య, కావలి బాలయ్య, సత్యం, నాగేష్, వెంకటేష్, లడ్డు, శ్రీను, రంగినేని లక్ష్మయ్య, నిరంజన్, కే దేవయ్య, కె వెంకటయ్య, మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నూతన మోర్చాలు అధ్యక్షులు పదాధికారుల ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీలో వివిధ మోర్చాలకు అధ్యక్షులు పదాధికారులను నియమించడం జరిగినది. మహిళా మోర్చా ఉడుగు విజయలక్ష్మి 14వ వార్డు కిసాన్ మోర్చా పర్నె శేఖర్ రెడ్డి మూడో వార్డు ఓబీసీ మోర్చా కానుగు వెంకటేశం 8వ వార్డు ఎస్సీ మోర్చా రాజ్ కుమార్ 15వ వార్డు సోషల్ మీడియా కన్వీనర్ చీకూరి సాయిరాం అరో వార్డ్ పదాధికారులు బిజెపి మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షులుగా తోర్పునూరి లక్ష్మణ్ గౌడ్, బిజెపి మున్సిపల్ శాఖ కార్యదర్శి గా కొండాపురం దుర్గయ్య బిజెపి మున్సిపల్ శాఖ కార్యదర్శిగా గోపనబోయిన లింగస్వామి బిజెపి మున్సిపల్ శాఖ కార్యదర్శిగా మలిగే రవి తదితరులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణ శంకర్ గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి దాసోజు భిక్షమాచారి చిరంజీవి ఉబ్బు బిక్షపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి అందుబాటులో

ఉండి సేవలు అందిస్తా
యువజన కాంగ్రెస్ నాయకులు బండ ప్రభాకర్ విజ్ఞప్తి
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జనగామ నియోజకవర్గం యువజన యూత్ కాంగ్రెస్ జనగామ అసెంబ్లీ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న నను ఆశీర్వదించి గెలిపించాలని,అందరికీఅందుబాటులో ఉండి సేవలనుఅందిస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు బండ ప్రభాకర్ తెలిపారు.యువకులు, విద్యావంతులు,పెద్దలు,మేధావులు తనకు చేయూతనుఅందివ్వాలని కోరారు.కావున మీ అమూల్యమైన ఓటు వేసీ ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి చేస్తున్నానన్నారు.పోరాటం నా వంతు -ప్రోత్సాహం మీ వంతు,అన్న మాట నిలబెట్టుకుంటూ నమ్మి నన్ను గెలిపిస్తే యువత రుణం తీర్చుకుంటా అన్నారు.యువకులు, విద్యావంతులు,పెద్దలు, మేధావులు,మీ అందరి ఆశీర్వాదం ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.




## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం



ప్రధానోపాధ్యాయులు బాలచందర్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల,ఉమ్మడి చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని, ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా మొక్కలు నాటాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బాలచందర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల చేత పాఠశాల ఆవరణంలో పరిసరాలను పరిశుభ్రత స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు.మొక్కలు ప్రతి ఒక్కరికి ప్రాణవాయువు అని పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి పెరిగి పెద్దయ్యేంత వరకు కాపాడుకోవడం ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్, రాజు, చందర్, పాండు, హరిప్రసాద్, బాలమణి, బాల్ రాజు, ఘంటసాల పెంటయ్య, బాల్య, హన్మ్య, పురుషోత్తం, రాము, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పంతంగి ఆరోగ్య కేంద్రంలోని ఆరెగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు ఒకటి రెండు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు ముర్రిపాల విశిష్టతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు ఆరోగ్య విస్తరణ అధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ముర్రిపాలను ఒక గంట లోపు పట్టించవలెను అని చెప్పడం జరిగినది ఈ ముర్రిపాలలో ఏ సి డి ఈ కె విటమిన్లు మినరల్స్ ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయని చెప్పడం జరిగింది బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా శక్తిగా ముర్రిపాలు ద్వారా అందించడం తో పాటు తల్లికి కలిగే లాభాలు ప్రసవించిన వెంటనే ముర్రిపాలు పట్టించడం వలన అనంతరం రక్తస్రావం అరికట్టవచ్చని బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం ఉండేలా సహాయపడుతుంది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి కే సత్యనారాయణ ఇందిరా గంగాధర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంకే వేణుగోపాల్ మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల హెచ్ఎం బి దశరథ కవిత అంగన్వాడీ టీచర్స్ సున్నిత మంజుల ఆశ లక్ష్మి ఆయాలు మనమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పథకం పై డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు





మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల కేంద్రంలో దళిత బంధు పథకం అమలు సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ...దళిత బంధు దారి మళ్లీతే సహించను.వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలి.దళిత బంధు దుర్వినియోగం లో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుంది.మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తా%శీ% దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైంది. కొండల్లో అన్ని గ్రామాలను స్పెషల్ ఆఫీసర్లు విజిట్ చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించండి. దళిత బంధు కింద మంజూరైనవి లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మల్యాయా గుర్తించాలి. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించాలి. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలి. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం బదిలీ చేయడం నేరం. ఈ పథకం కింద మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారిని గుర్తించండి వారంలోగా రెండవ దశ నిధులను విడుదల చేస్తాం.లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తాం. చింతకాని మండలం సాచురియేషన్ పద్ధతిలో ఎంపిక కాగా నియోజకవర్గంలో మరో వంద మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ లబ్ధిదారుల వివరాలను వారంలోగా సేకరించండి. మేకలు గొర్రెలు ఎందుకు చనిపోయాయి.చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా.ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యత బర్రెలు ఆవులు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలి. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చేయాలి. దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలి.స్పెషల్ అధికారుల వద్ద సరియైన సమాచారం లేదుదళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించు కుంటున్నారు అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ గారికి సమాచారం అందించాలి.దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడం గాని వెరెక్కరికి దారా దత్త ము చేయడానికి వీల్లేదు దళిత బంధు పథకంలబ్ధిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారుల సమాచారం సరిగ్గా లేదు నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్ధిదారులు వ్యాపారం చేయాల్సిందే.వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన పథకాలు వుండాలి.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ యాదగిరిగుట్ట





ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం అని ప్రభుత్వం బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో బొమ్మలరామారం, తుర్కపల్లి,యాదగిరిగుట్ట,రాజపేట మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.బొమ్మలరామారం మండలంలో 79 మందికి,తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజపేట మండలంలో 76 మందికి,యాదగిరిగుట్ట పట్టణం,మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు సాగు నీరు అందలేదన్నారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కి నోచుకోలేదన్నారు.నవాబ్ పేట రిజర్వార్ ద్వారా నియోజకవర్గనికి నీరు అందిచాలని ప్రతిపాదన చేశామన్నారు.బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గలోని పలు తాండలు, గ్రామాల భూములు కోల్పోయారాని,ఇంకా కూడా బాధితులకు నష్టపరిహారం అందలేదని,వారికి నష్టపరిహారం ఇవ్వలని ప్రభుత్వన్నీ కోరామన్నారు.గంధమల్ల చెరువు అభివృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సశ్యసమలం అవుతుందన్నారు.గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసి,2 టిఎంసిల,వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు.1800కోట్లు రూపాయల తో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేదన్నారు.యాదాద్రి అభివృద్ధి పేరుమీద భూములు గుంజుకోవడం జరిగిందని వారికి ఇప్పటికి పారితోషికం ఇవ్వలేదన్నారు. రైతు బీమా, రైతు భరోసా,కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసి చెక్కులను ఎప్పటికి అప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు చేసిన ధర్నా ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు.యాదాద్రి లో నుతంగా 1000గదులతో సత్రం నిర్మాణం చేయాలని సంబంధింత మంత్రిగారిని కోరడం జరిగిందన్నారు.యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు,ఉద్యోగుల ను ఉపేక్షించేది లేదన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు.మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో ఉన్నపుడే కాలనీ అభివృద్ధి సాధ్యం.



ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ...
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ "లహరి గ్రీన్ పార్క్ అసోషియేషన్" ఆధ్వర్యంలో వృక్షో రక్షతి రక్షితః అనే థీమ్ తో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు కాలనీ వాసులంతా ఐకమత్యంగా పనిచేస్తే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కాలనీ అభివృద్ధి కోసం కావలసిన నిధులను వెచ్చించి కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, విధి దీపాల వంటి వాటికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ప్రదీప్ రావ్, భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లహరి గ్రీన్ పార్క్ అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు సిహెచ్.విష్ణు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెసరర్ రవీందర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్, కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్ కి ఘనంగా సన్మానం

సన్మానిస్తున్న సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అంజనపురి కాలనీ క్రైస్ట్ చర్చి నందు సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్, ట్రెజరర్ పూజర్ల సామెల్ కిరణ్ నీ శనివారం సన్మానించారు. పట్టణ అధ్యక్షులు డేవిడ్ రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ క్రైస్తవుల హక్కుల కోసం క్రైస్తవ సమాజ మేలు కోసం జిల్లాలో గొప్పగా పని చేస్తుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ ఈ కమిటీ దైవికంగా ఆత్మీయంగా క్రైస్తవుల కోసం నిరంతరం పనిచేస్తుందని క్రైస్తవుల పక్షంగా సంఘాల పక్షంగా నిలబడి పాస్టర్లకి క్రైస్తవులకి అండగా ఉంటుందని వారన్నారు సన్మానించిన పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారి రెవరెండ్ లాజర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు జలగం డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శి కే కరుణాకర్, ఉపాధ్యక్షుడు బొడ్డు మత్తయి, మీడియా కన్వీనర్ మచ్చ ఏసు పాదం, బి, జాన్ పాల్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోక ఏసు రత్నం, రూరల్ అధ్యక్షులు సొలోమోను రాజు, ఆత్మకూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోట సామ్సన్, ట్రెజరర్ కోట యోహాను, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసన్న, సహాయ కన్వీనర్ ఎం, జాక్సన్, పాస్టర్ రాబర్ట్, తదితరులు పాల్గొన్నారు



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో" ఫ్రెండ్షిప్ డే వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణం లో గల గ్రీన్ గో పాఠశాలలో శనివారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం రోజున నిర్వహించే ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు స్వతహాగా తయారుచేసిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి నృత్యాలు ప్రదర్శించారు, స్నేహం యొక్క గొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు, ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని స్నేహానికి కుల, జాతి, మత, వర్ణ భేదాలు, ధనికా పేద, ఆడ మగ బేధాభిప్రాయాలు లేనటువంటి కల్మషము లేని మనుషుల మనస్సుల కలయికని తెలియజేశారు , అదేవిధంగా ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా స్నేహంగా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఓదెల మండలం కనగర్తి గ్రామానికి బంగారు పతకాల హారం.



ప్రజా గొంతుక న్యూస్/ ఓదెల

జడ్పీహెచ్ఎస్ ఎన్టిపిసి లో శనివారం జరిగిన జిల్లా స్థాయి అథ్లేటిక్ క్రీడా పోటీల్లో కనగర్తి క్రీడా కారులు బంగారు పథకాలతో విజయ దుందుభి మోగించారు. 7 తేదీ న హైదారాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదిక గా జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఒకే గ్రామం నుండి ఇంత మంది క్రీడా కారులు బంగారు పతకాలు సాధించడం తో రానున్న రోజుల్లో కనగర్తి గ్రామం క్రీడా కారుల కర్మాగారం కానుంది అని అథ్లేటిక్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము గట్టయ్య ప్రశంసించారు.గోల్డ్ మెడల్స్అండర్14 విభాగంలోఅక్షయ్ కార్తీ ఓల్లె కిడ్స్ జావెలిన్ ,కొలిపాక అక్షర కిడ్స్ జావెలిన్ ,ముద్దమల్ల అజయ్ 400మీ రన్నింగ్ లలో సాధించారు.అండర్ 16 విభాగంలోపెండెం అభినయ శ్రీ 400మీ రన్ గోల్డ్ మెడల్,వేల్పుల అక్షయ జావెలిన్ త్రో గోల్డ్ మెడల్,సైండ్ల శివ మణి జావెలిన్ త్రో గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్స్ ముద్దమల్ల అజయ్ కుమార్ కిడ్స్ జావెలిన్ సిల్వర్,దామ రిషి చరని కిడ్స్ జావెలిన్ సిల్వర్,రాయిల్ల రామ్ చరణ్ జావెలిన్ సిల్వర్ మెడల్ సాధించారు.డిపిహెచ్ జెడ్పిహెచ్ఎస్ కనగర్తి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి లో 6 మెడల్స్ సాధించడం పాఠశాల కు గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయులు వై .రమేష్ అన్నారు .క్రీడా కారులకు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ విష్ణు శుభాకాంక్షలు తెలిపారు.మండలానికి పథకాలు సాధించిన విద్యార్థులకు , వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ విష్ణు లకు శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ రాజయ్య .గ్రామం లో క్రీడల పట్ల విద్యార్థులు యువతరం కనబరుస్తున్న ఆసక్తి ని చూస్తే రానున్న రోజుల్లో జాతీయ స్థాయి క్రీడల్లో కూడా గ్రామం పేరు వినపడేలా సాధన చేసి గ్రామ కీర్తిని పెంచాలి అని మాజీ వార్డు సభ్యులు దాసరి కుమార్ క్రీడాకారులకు ఫ్రూట్స్ అందించారు.

## నేరాలపై అప్రమత్తంగా ఉండండి.

రేవల్లి. మండలంలోని బండరాయి పాకుల గ్రామంలో నేరాలపై ప్రజలకు ఎస్ఐ రాములు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని. వీటి ద్వారా గ్రామంలో దొంగతనాలు అగంతకులు రావడం వంటివి అరికట్టవచాని. మీకు ఫోన్ చేసి ఓటిపి వంటివి చెప్పమని అడుగుతే ఎట్టి పరిస్థితిలో చెప్పరాదని. ఆన్లైన్ గేమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

## :: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఎల్ .ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం.**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**




ములుగు ఆగస్టు 3: రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలు పెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధి కారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ నాలా,చెరువులు హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీక రించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్య వేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తు దారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాధృ చ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీక రిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లిపల్లెర్ల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**ఎమ్మార్పీఎస్ నాయకులులి**

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)**



ఆత్మకూర్ మండలపరిది లో పల్లెర్ల గ్రామం లో శుక్రవారం సాయంకాలం యస్సీ వర్గీకరణకు చట్ట బద్దత సాధనే జీవిత లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్మించి సుప్రీం కోర్టు ద్వారా యస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా ఉద్యమాన్ని నడిపిన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఎమ్మార్పీయస్ పల్లెర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు రాజ్యాంగ ఫలాలు యస్సీల లోని 59 ఉప కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారంగా ఎ బి సి డి ల వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలుగు నేల మీద నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలోమొదలైన ఈ మాదిగ దండోరా ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి గత మూడు దశాబ్దాలుగా అలుపేరగని పోరాటం సాగిస్తే చివరికి యస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇవ్వటం హర్షనీయమని తెలిపారు .యస్సీ వర్గీకరణ సాధనకై గత 30 ఏళ్లుగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం అసెంబ్లీ సమావేశంలోని యస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అందుకు తమ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లలో కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారతదేశంలోని మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యస్సీ వర్గీకరణకు ఇన్నేళ్ల పోరాటానికి మద్దతు పలికిన అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు. వర్గీకరణ అమలుకు తమ వంతు సామాజిక బాధ్యతగా అన్ని విధాలు అండదండలు అందజేసిన సబ్బండ వర్గాల ప్రజలకు, వర్గీకరణకు కృషి చేసిన మాదిగ మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో....పల్లెర్ల అఖిలపక్ష మరియు ఎమ్మార్పీయస్ నాయకులు సామ నల్లా రెడ్డి,ఏదుళ్ల మల్లా రెడ్డి,సామ నరేందర్ రెడ్డి,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,మేడి రామ లక్ష్మయ్య, జన్నపాల శేఖర్, వస్తుపల జంగులు మాదిగ,కొమ్ము మత్స్యగిరి మాదిగ, కొమ్ము రాజు మాదిగ, జర్నలిస్ట్ సంఘం నాయకులు మేడి స్వామి మౌర్య,వస్తుపుల సోమయ్య మాదిగ,లోడి ఆనంద్, లోడి లింగ స్వామి, లోడి చంద్ర శేఖర్, పొడుగు వెంకటేశం, లోడి భద్రి, యం డీ రహీం, కొమ్ము సంతోష్ మాదిగ, కొమ్ము సంపత్ మాదిగ, కొమ్ము ముత్తయ్య మాదిగ, మేడి చరణ్ మాదిగ, ఎడ్ల మధు మాదిగ, ఎడ్ల శివ మాదిగ, మేడి దిలీప్ మాదిగ, మేడి నగేష్ మాదిగ, వస్తుపుల అంజయ్య మాదిగ, మేడి మల్లయ్య మాదిగ, ఎడ్ల సాయిబాబా మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14,వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుశంకుస్థాపన చేయడం జరిగినది అనంతరం వార్డు ప్రజలతో మాట్లాడుతూ వార్డుకి సంబంధించి మీకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేయడానికి ముందుంటా అని చైర్మన్ అన్నారు వార్డులో తిరుగుతూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ శ్రీమతి సంధగల్ల విజయ సతీష్, పోలోజు శ్రీధర్ బాబు,నాయకులు తాడూరి పరమేష్, ఉష్కాగుల నాగరాజు,వర్కాల రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం





నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామములో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చలకూరి పెద్ద మైసయ్య గుండ సురేష్ మార్తి ఉపేందర్ మార్తి బాలరాజు సుంకర భూచక్రవర్తి షేక్ మహబూబ్ పాషా షేక్ సైదా నాగరాజు గడిపల్లి నవీన్ బచ్చలకూరి వంశీ షేక్ లాల్ పాషా దామోదర్ బచ్చలకూరి నాగేశ్వరరావు షేక్ బడెమియా బచ్చలకూరి నరేష్ షేక్ జానీ షేక్ బోదుల్ బచ్చలకూరి వీరబాబు బచ్చలకూరి శ్రీకాంత్ గోపి నాగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు సంతోషం

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉంటారని తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం ఆలేరు ఎమ్మెల్యే సహకారంతో తిమ్మాపూర్ గ్రామంలో దాసరి శ్రీశైలం కూర వెంకటమ్మ, పల్లె శంకరయ్య, భూక్య సుధాకర్ కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రుణపడి ఉంటామని జీవితం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాశమైన కనకరాజు మాజీ ఎంపిటిసి శ్రీహరి నాయక్ మండల నాయకులు తునికి మహేష్, కాశమైన వెంకటేష్, ఉపేందర్ , కృష్ణ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న టౌన్ ఎస్ఐ. ఎన్ సంధ్య



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ముగ్గురు వ్యక్తులు నిషేధిత గంజాయి అక్రమంగా నందిగామ వైపు నుండి మధిరకు తెలుపు రంగు హోండా యాక్టివా బీరింగ్ నెంబర్ టీ ఎస్ 04యఫ్ యఫ్ 1171 పై అందాజ సమయం 17:00 గంటల నుండి 18:00 గంటల లోపు వచ్చే అవకాశం ఉందని విశ్వాసనీయ సమాచారం రాగా మదిర టౌన్ ఎస్ ఐ.ఎన్. సంధ్య విశ్వాసనీయ సమాచారం మేరకు ఇద్దరు ప్రభుత్వ అధికారులు పంచులు గా ఏర్పాటు చేసుకొని పంచులు మరియు తన సిబ్బంది తో కలిసి ఇట్టి సీక్రెట్ ఆపరేషన్ చేయుటకు సాయంత్రం నిన్న అనగా తేది 02.08.2024 నా సుమారు 17:00 గంటలకు రాయపట్నం ఏరు వంతెన దగ్గరకు వెళ్ళినరు తరవాత సుమారుగా 17:30 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఒక హోండ యాక్టివా నెంబర్ టీ ఎస్ 04 యఫ్ యఫ్ 1171 నంబూరు గల బండి పై వస్తుండగా పంచుల సమక్షంలో బ్యాగు లో ఏమి ఉన్నది అని ప్రశ్నించగా అట్టి ముగ్గురు వ్యక్తులు తడబాటు మరియు భయాందోళనకు గురవుతూ వారి వద్ద గల ఒక్క బ్లూ కలర్ లగేజీ బ్యాగును తెరిచి చూపించి ఇది గంజాయి అని తెలుపగా పంచుల సమక్షంలో ముద్దాయిలు చూపించిన బ్యాగును పరిశీలించగా దానిలో బ్రౌన్ కలర్ ప్లాస్టర్ తో చుట్టబడిన ఒకే సైజు కలిగిన రెండు ప్యాకెట్లు మరియు బ్రౌన్ కలర్ తో ప్లాస్టర్ తో చుట్టబడిన ఒక చిన్న ప్యాకెట్ ఉన్నావి. తరవాత ముద్దాయిల పంచనామా పంచుల సమక్షంలో నమోదు చేసుకొని గంజాయిని ఒక సెల్ ఫోన్ ను మరియు గంజాయి సరఫరా చేయుటకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను స్వాదీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకు వచ్చి ముద్దాయిలపై మాదక ద్రవ్యాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టు కు పంపడం జరిగింది.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి



శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఈ నెల 2న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలు సహకరిస్తే పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా మార్చుతాననడం సమంజసం కాదని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని,వారి పేరును తొలగించడం ఆయనని అవమానించడమే అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా ఒక ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించుకుందామన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కమిటీ తరఫున ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆర్యవైశ్య నాయకులు పొట్టి శ్రీరాములు పేరు మార్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఒప్పించాలన్నారు. విపక్షాలు సైతం పొట్టి శ్రీరాములు పేరు మార్పుకు సహకరించొద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఒప్పించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చకుండా చొరవ తీసుకోవాలన్నారు..

# సున్నం రాజయ్య నాలుగో వర్ధంతి సభ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లో సిపిఎం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా నాలుగు సార్లు పోటీ చేసి, మూడుసార్లు ఘనవిజయం సాధించిన మన్యం ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య నాలుగో వర్ధంతి సభ శనివారం ములకపాడులోని సీతారామయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా పాలన పరిపాలన కొనసాగించి, ప్రజా సమస్యలే పరిష్కారంగా అసెంబ్లీలో గళమెత్తిన మహా నాయకుడు సున్నం రాజయ్య అని, ఆయన స్ఫూర్తితో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం వ్యాప్తంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అనేక ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా ఆయన కృషి చేశారని అన్నారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో చెరువులు, ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కి నిధులు కేటాయించాలని అసెంబ్లీ సమావేశంలో ఎస్టి కోయ మాతృభాషలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే సున్నం రాజయ్యనని, పోడు భూములు పట్టాలు కోసం పోడు సాగుదారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అనేక ఉద్యమాలు పోరాటం చేసిన వీరుడు ధీరుడు అని అన్నారు, భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, మండల నాయకులు మహమ్మద్ బేగ్, కాకా కృష్ణ, కొమరం చంటి, ఎంపీటీసీ పెనుబలి సీతమ్మ, అల్లాడి వెంకటేశ్వర్లు, ప్రసాద్,యసా శ్రీనివాస్ రెడ్డి, వి. రాంబాబు, మడివి ధర్మయ్య, మడకం మహేంద్రనాథ్, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాల బాలికల ఉండడానికి ఒక శాశ్వత నిర్మాణం కావాలి

నా బాధని అర్థం చేసుకోండి అది విన్నవించుకుంటున్న బాలబాలికలు..
ప్రజా గొంతుక న్యూస్/ రామంతపూర్ / పెల్లిమెల్లి సురేష్




హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ బేగంపేటలలో గిరిజన బాలబాలికలకై శాశ్వత హాస్టల్ భవనం నిర్మించండి భవనం పూర్తి అయ్యేంతవరకు మంచి అద్దె భవనమును తీసుకొని బాల బాలికల సంరక్షణ చూడండి ప్రభుత్వానికి గౌరవ తెలంగాణ రాష్ట్రహైకోర్టు ఆదేశం భట్టు వెంకన్నను అభినందించిన హైకోర్టు పిల్లల తల్లిదండ్రుల సంబరాలు వెంకన్న రుణం తీర్చుకోలేమని గిరిజన బిడ్డల వెల్లివిరిసిన అభిమానం తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుడిగా తమ ఆటా పాటలతో తెలంగాణ రాష్ట్రానికి సేవలు అందించిన గొప్ప కళాకారుడు ప్రజా కవి గాయకుడు జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న గిరిజన బాలబాలికలకు గత కొన్ని ఏళ్లుగా హాస్టల్ వసతి లేక చాలామంది విద్యార్థిని విద్యార్థులు వసతి గృహాలు సౌకర్యం లేక విద్యను కొనసాగించలేక మధ్యలోనే వెళ్ళిపోయినారని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయమును వదిలిపెట్టి హైదరాబాద్ మహానగరంలో అద్దె కట్ట లేక తీవ్ర ఆవేదన పడుతున్నారని మరి కొంతమంది అక్కడక్కడ ప్రైవేట్ హాస్టల్లో ఒకటవ తరగతి పిల్లలనుండి 12వ తరగతి పిల్లల వరకు రక్షణ లేని వాతావరణంలో విడిచిపెట్టి వెళుతున్నారని పిల్లలు మూత బరువు పుస్తకాలతో దట్టమైన ట్రాఫిక్ రోడ్లను దాటుతూ అనేకమార్లు ప్రమాదాల నుండి బయటపడుతున్నారని హైదరాబాద్ పోలీస్ స్కూల్లో శాశ్వత హాస్టల్ భవనం నిర్మించాలని హాస్టల్ నిర్మాణం పూర్తయ్యేంతవరకు మంచి అద్దె భవనమును తీసుకొని పిల్లలను సంరక్షణ చేయాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వారికి ఆపిల్ చేయగా గౌరవ హైకోర్టు వారు శ్రీ భట్టు వెంకన్న వేసిన ఆపిల్ను స్వీకరించి శాశ్వత హాస్టల్ భవనం నిర్మించాలని నిర్మాణాలు పూర్తి అయ్యే లోపు మంచి అద్దె భవనం తీసుకొని పిల్లలను రక్షించాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది ఈ సందర్భంగా ప్రశ్నించే గొంతుకైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు హైకోర్టు వారి ఆదేశాలను వెంటనే అమలుపరిచి పిల్లల జీవితాలలో వెలుగు నింపాలని ప్రజా కవి గాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు భట్టు వెంకన్న %ుఎ% 9 వేదిక ద్వారా ప్రభుత్వాన్ని ఆపిల్ చేశారు

# సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ని ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తా



పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గా కొప్పుల వేణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక మెట్రో న్యూస్, సూర్యాపేట: పబ్లిక్ కంపెనీ ఫ్యామిలీ క్లబ్ గా మార్చి పబ్లిక్ క్లబ్ ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సూర్యపేట పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. అనంతరం పబ్లిక్ క్లబ్ సూర్యాపేట ప్రధాన కార్యదర్శి గా కొప్పుల వేణారెడ్డి, ఉపాధ్యక్షుడు గా మర్రు హనుమంతరావు,సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరథ, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పబ్లిక్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, ఆర్డీవో వేణు మాధవ్ శనివారం ప్రకటించారు.సభ్యులుగా శనగాని రాంబాబు, పోలెబోయిన నర్సయ్య యాదవ్ గవ్వ కేశవ్ రెడ్డి, ఫరిరుద్దిన్ అహ్మద్ , నిమ్మల వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటేశ్వర్లు ,రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, చల్లా సత్యనారాయణ లు మెజారిటీ సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన జనరల్ సెక్రెటరీ కొప్పుల వేణారెడ్డిని, నూతన కమిటీని,గాజు మాలతో శాలువాల తో ఘనంగా సన్మానించారు.

# మూడు దశబ్దాల కళ నెరవేరింది

మండల దళిత సంఘం, ఏంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం
ఏంఆర్పిఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఏంఆర్పిఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ దళిత మండల సంఘం,ఏంఆర్పిఎస్ మండల సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు,ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ స్వాగతిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసినారు.దళిత మాదిగ నాయకులు గత 30 సంవత్సరాల సుధీర్గ ఏబీసీడి వర్గీకరణ ఉద్యమం మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంతోనే సాధ్యపడిందని తెలిపారు.జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏర్పడిన ధర్మాసనం షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగలు ఏబీసీడీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకి హక్కు కల్పించటం 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితమేనని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టులో ఏడుగురు ధర్మాసనం షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల ఏబిసిడి వర్గీకరణకు సానుకూలంగా తీర్పు ఇచ్చినందుకు, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయ తీరాలకు చేరుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుతూ సంబరాల్లో పాల్గొన్నారు. మందకృష్ణ నాయకత్వంలో మొదలైన ఈ పోరాటం వర్గీకరణ కోసం కాకుండా ఆరోగ్యశ్రీ ఫలాలు, వికలాంగుల వృత్తుల పెన్షన్, చిన్నపిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ కోసం సమాజంలో అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టి నేడు షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల విద్య, ఉద్యోగ, ప్రమోషన్లకై, మాదిగ మాదిగ ఉపకులాలు నాయకత్వంలో 25 శాతం జనాభాకు వర్గీకరణ కల సహకారమైనదనీ అన్నారు.రక్తాన్నైనా చిందిస్తాం వర్గీకరణ సాధిస్తాం అని చెప్పి వర్గీకరణ సాధించిన ఘనత మాదిగ మాదిగ ఉపకులాలదని తెలిపారు.ఈ యొక్క వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరులకు ఈ యొక్క విజయం అంకితం చేస్తున్నామని తెలిపారు.

# పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాచకొండ శ్రీనివాస్

అభినందనలు తెలిపిన మిత్రులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కు శనివారం నిర్వహించిన ఎన్నికలలో కార్యవర్గ సభ్యునిగా రాచకొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాచకొండ శ్రీనివాస్ గతంలో లయన్స్ క్లబ్ మరియు వాసవి క్లబ్ లలో వివిధ హోదాలలో పనిచేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అల్పాహారం కార్యక్రమంలో ఆయన తనవంతు సేవలు అందించారు. రాచకొండ శ్రీనివాస్ కు సూర్యాపేట వాసవి క్లబ్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, మీలా వంశి, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బాధితునికి సెల్ ఫోన్ అందజేత




గోపాల్ పేట:– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాకు చెందిన యుగేందర్ గోపాల్ పేట మండలంలోని ఏదుట్ల గ్రామంలో సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు తేదీ 10.07.2024 నాడు తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు అదే రోజు గోపాల్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు సి.ఈ.ఐ.ఆర్ ద్వారా ఫోను ను రికవరీ చేసిన పోలీసులు శనివారం బాధితునికి మొబైల్ అందజేసినట్టు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం





ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రం రాములు, కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రం రాములు, కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన నిరంతర పోరాటానికి న్యాయం లభించిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి శాసనసభలో ప్రకటన చేయడం అభినందనీయం అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లో కూడా మాదిగ,మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు జోహార్లు అర్పించారు. మందకృష్ణ మాదిగ గారి 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఏబిసిడి వర్గీకరణ జరిగిందన్నారు, షెడ్యూల్ కులాలలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ నుండి ఏ సమాచారం వచ్చిన మేము ముందుండి పని చేసామని అన్నారు.అందులో భాగంగానే మందకృష్ణ పిలుపు మేరకు బెంగళూరులోని అంబేద్కర్ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా కులకచర్ల మండలం నాయకుల తరపు నుండి పెద్ద సంఖ్యలో వెళ్లామని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ఏడుగురి ధర్మాసనంలో సానుకూలంగా తీర్పు ఇవ్వటం చాలా హర్షనీయం అన్నారు.ఏబిసిడి వర్గీకరణకు సహకరించిన ముఖ్య నాయకులందరికీ పేరుపేరునా మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందించిన, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 3: ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన ఎడ్ల నితిన్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్, ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఐదు వేల రూపాయలు, 50 కిలోల బియ్యం అందించి,ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు మర్రి ఐలుమల్లు, గొర్రె కుంట హుస్సేన్, ఇనుముల సుధాకర్, జన్ను రవి, కవ్వంపల్లి మధుకర్, పురుషోత్తం జీవన్, కట్కూరు రవి, జన్నె బిక్షపతి, కవ్వంపెల్లి ప్రకాశ్, మద్దెల సంపత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆత్మీయ సమావేశంగా సాగిన సర్వసభ్య సమావేశం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ముగియనుండడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఆఖరి సర్వసభ్య సమావేశం అధ్యంతం ఆత్మీయ వీడ్కోలు సభగా సాగింది. ముందుగా మండలంలో జరిగిన అభివృద్ధిపై ఒక్కొక్కరు వచ్చి వివరించాలని అధికారులకు సూచించగా, వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం ప్రారంభించారు, ఈ సందర్భంగా రైతు రుణమాఫీ గురించి వ్యవసాయ శాఖ అధికారులు సభ్యులకు వివరించారు. వైద్య ఆరోగ్య, విద్యాశాఖ ,ఇరిగేషన్, పంచాయతీరాజ్ ,ఉపాధి హామీ, విద్యుత్ ,మిషన్ భగీరథ, ఐకెపి, ఐసిడిసిఎస్ సంబంధిత శాఖల అధికారులు వారి యొక్క శాఖల అభివృద్ధిపై వివరించారు. ఈ సందర్భంగా రేగుబల్లి ఎంపీటీసీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ కానీ రైతులకు ఎవరి దగ్గర సంప్రదించాలని రుణమాఫీకి రేషన్ కార్డుకు కుటుంబ సభ్యులకు ఉన్న మెలిక ఏంటో అర్థం కావడం లేదని వ్యవసాయ అధికారి తెలపాలని అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభల్లే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు నిర్వహించాలని, హాస్పటల్ లో రక్త పరీక్షలు చేస్తున్నారా లేదా అని వైద్య అధికారులను ప్రశ్నించారు .అలానే రామచంద్రపురం గ్రామంలోని ప్రాజెక్ట్ కెనాల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇరిగేషన్ అధికారి తెలపగా బ్రిడ్జి నిర్మాణానికి మూడు కిలోమీటర్లు పరిధి మించి ఉండాలని కానీ బ్రిడ్జి నిర్మాణానికి దగ్గరలోనే రెండు బ్రిడ్జిలు ఉండడం వలన చేపట్టడం కుదరదని గ్రామస్తులు అందరూ తీర్మానంచేసి ఇస్తే ఐరన్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రతిపాదన చూద్దామని ఆయన హామీ ఇచ్చారు. ఏకలవ్య పాఠశాలలో తెలుగు వచ్చిన ఉపాధ్యాయులను నియమించాలని విద్యాశాఖ అధికారికి తెలిపారు.అనంతరం ప్రగల్లపల్లి ఎంపీటీసీ రామారావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,త్రీఫేస్ కరెంట్ పై అధికారులను ప్రశ్నించారు. పదవి విరమణ చేపడుతున్న సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, అధికారులు, రాజకీయ నాయకులు వారి యొక్క 5 ఏళ్ల కాలం అనుభూతిని పాలుపంచుకున్నారు. అదేవిధంగా ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో జి. ముత్యాలరావు శాలువాలతో సత్కరించారు. ఈ విధంగా ఆఖరి సర్వసభ్య సమావేశం సాదాసీదాగ్గా కొనసాగుతూ, ఆత్మీయ పలకరింపులతో వీడ్కోల సభ మాదిరిగా ముగిసిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పిటిసి సీతమ్మ, ఎంపీడీవో ముత్యాలరావు, ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఎంపీఓ రామకృష్ణ, డాక్టర్లు పుల్లారెడ్డి, సుభాష్, ఏపీవో సుకన్య, ఐకెపి ఎపిఎం హేమంత్ని, ఇరిగేషన్ ఏఈ రాజ్ సుహాస్, ఐ టి డి ఏ ఈ వెంకటేశ్వర్లు, శ్రీరామ్, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక నిరుద్యోగులకు ఉచిత శిక్షణ.




ములుగు సెంటర్ న్యాక్ ఇన్చార్జి శ్రీనివాస్.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 3:తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్ ) ద్వారా లేబర్ కార్డు కలిగి 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసు గల భవనం నిర్మాణ కార్మికులకు, న్యాక్ ద్వారా 15 రోజుల ఉచిత శిక్షణకు తాపీ మేస్త్రి, పెయింటింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ యందు శిక్షణ కలదు. ఈ ఉచిత శిక్షణ లో భాగంగా మధ్యాహ్నం భోజనం, స్టేషనరీ, టీ షర్టు, హెల్మెట్ ఇవ్వబడును. ఈ శిక్షణలో 15 రోజులకు స్టైపైండ్ రూ.4500/–మీయొక్క వ్యక్తిగత అకౌంట్లో వేయబడును. కావున ఆసక్తి గల అభ్యర్థులు లేబర్ కార్డు కలిగిన వారు, న్యాక్ శిక్షణ కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్ 99081 72643, లేదా 94419 75438. బీసీ హాస్టల్ బండారుపల్లి రోడ్డు ములుగు నందు సంప్రదించగలరు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించు కోవాలి :: జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 3:స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారును ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు బియ్యం అందజేసిన పోతుల రాములు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింగ గౌరమ్మ కు 25కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు 500 రూపాయలు అలాగే నల్ల దుర్గ కు పోతుల రాములు యాదవ్ 25కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు 500 రూపాయలుఅందజేసి తన మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. కోక్కలకొండ బాబు నర్సింగ బాలయ్య నర్సింగ ఎల్లేష్ ,శ్రీపతి అనిల్ లింగయ్య , ఇంజ ఎల్లయ్య పాల్గొన్నారు



## ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షునిగా రామన్న

### ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట జనగాం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం లో ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నుకున్నారు , నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్ ,జనగాం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి, చేతుల మీదుగా, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన ఏనుగుల రాములుని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మరియు జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చన్నపేట మండలం ఇటికాల పెల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల శ్రీకాంత్ ని ఎన్నుకున్నారు, నూతనంగా ఎన్నికైన కమిటీకి, జిల్లా మండల బిజెపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కి పరామర్శ

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అత్తమ్మ అనారోగ్యం కారణంగా మరణించడంతోవారి స్వగ్రామంలో ఇంటి వద్ద పార్థివ దేహానికి నివాళు లర్పించి, బచ్చన్నపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి నీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం మేము ఉన్నామని ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ రవీందర్ రెడ్డి , మసూద్, గుర్రపు బాలరాజు జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, అల్వాల ఎల్లయ్య ,మహమ్మద్ అజీమ్, కోక్కల కొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజలందరికీ పథకాలు

జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాగంగా, తెలంగాణ విద్యార్థులకు జాబ్ కాలండర్ రిలీజ్ చేస్తామని ఆనాడు చెప్పినట్టుగానే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో,జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం ఎంతో గొప్ప విషయమని, రాష్ట్ర విద్యార్థుల కల నెరవేరిందని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు చేపట్టబోతున్నామని, రైతులకు ఇచ్చిన హామీ మెరకే 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఉచిత బస్సు ,ఆరోగ్యశ్రీ ,ఉచిత కరెంటు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి పేద ప్రజలకు అమలు అయ్యే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# నీళ్లు లేక చెరువులు ,కుంటలు ఎండిపోతున్నాయి..

## సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామజిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట బిఆర్ఎస్ నేత సర్పంచుల పొరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో, గత పది సంవత్సరాల నుంచి బచ్చన్నపేట మండలంలో అన్ని గ్రామాలకు, దేవాదుల ద్వారా చెరువులని, కుంటాలని నింపి రైతుల పంటలకు నీరు అందించామని,ఇప్పటికీ సరైన వర్షాపాతం లేకపోవడం వలన రైతులు ఎవరు కూడా పూర్తిస్థాయిలో వరి నాట్లు వేయలేదని దేవాదుల ద్వారా చెరువులను కుంటాలని నింపకపోతే వర్షాకాలం పంటలు కూడా ఎండిపోయే అవకాశం ఉంది. చ్చన్నపేట మండలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రదేశం బచ్చన్నపేట మండలం అని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవాదుల ద్వారా చెరువులను కుంటాలని నింపడం ద్వారా అత్యధిక పంట దిగుబడి వచ్చింది, ఏదైతే మేడిగడ్డ సాకు చూపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బధనం చేయాలని ఇలా చేస్తున్నారని ,దేవాదుల ద్వారా నీటిని కచ్చితంగా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని, లేనియెడల ఈ ప్రాంత రైతులు, ప్రభుత్వాన్ని నిలదీస్తారని అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, సాగర్, షబ్బీర్, బొమ్మన ఆంజనేయులు, వడ్డేపల్లి యాకం రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుకు అభినందనలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకుడు ఇరుగు జానేసు మర్రి ప్రేమ్ కుమార్ మంద నాగరాజ్ మాట్లాడుతూ.....మందకృష్ణ మాదిగ పోరాటం చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలు లిఖించదగ్గ విషయం ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ మూర్తుల వీరులకు ఆత్మ సంతృప్తి ఇచ్చి ఉద్యమానికి అన్ని రకాలగా సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు ఉదయ పూర్వక ఉద్యమ అభినందనలు సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది సామాజిక న్యాయం వైపు నిలబడింది ఈ తీర్పు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనం అని అన్నారు.

# మాజీ ఎంపీటీసీలకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో జరిగినటువంటి మాజీ ఎంపీటీసీల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగినది కలకోట ఎంపీటీసీ మార్త కనకయ్య ను ఘనంగా సన్మానించినారు. పెద్దలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎక్స్ జెడ్పిటిసి బానోత్ కొండ ఎక్స్ ఎంపీపీ చిట్టి మోలు నాగేశ్వరావు కలకోట కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్నాటి కోటి బోనకల్ జడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు కలకోట ఎక్స్ ఎంపీటీసీ బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.